ప్రజాశక్తి

బుధవారం 29 అక్టోబర్ 2025

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

ఎవిఎన్ కాలేజీ సమీపంలో ఆటోపై పడ్డ చెట్టు

మొంథా బీభత్సం

- విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో ఈదురుగాలులతో వర్షం
- నీట మునిగిన లోతట్టు ప్రాంతాలు
- నేలకూలిన చెట్లు, గృహాలు
- వాహనాలు ధ్వంసం
- విరిగిపడ్డ కొండచరియలు
- కొనసాగిన రైళ్లు, విమానాల రద్దు
- గ్రామీణంలో పంటలకు తీవ్ర నష్టం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో, అనకాపల్లి విలేకరులు

మొంథా తుపాను విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో మంగళవారం బీభత్సం సృష్టించింది. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షంతో తీర ప్రాంతాలు గజగజా వణికాయి. లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. విశాఖ కోటవీధి, ఎవిఎన్ కాలేజీ, ఎంవిపి.కాలనీ, యారాడ, న్యూ శ్రీనివాసనగర్ కొండవాలు ప్రాంతం, దీపక్ పంజాబ్ దాబా ప్రాంతం సహా అనకాపల్లి జిల్లాలోని పలు గ్రామాల్లో చెట్లు నేలకూలాయి. కార్లు, ఆటోలు, ఇతర వాహనాలు దెబ్బతిన్నాయి. గృహాలకు నష్టం వాటిల్లింది. ఆరిలోవ, గాజువాక, యారాడ, కైలాసగిరి, సీతకొండ, కైలాసపురం, శాంతినగర్, కస్తూరినగర్, మాధవదార, అంబేద్కర్ కాలనీ తదితర ప్రాంతాల్లో కొండ చరియలు విరిగిపడ్డాయి. బీచ్‌లన్నింటినీ అధికారులు మూసివేశారు. తీరంలో హోరు గాలి వీచింది. ఫిషింగ్ హార్బర్ మూతపడింది. వైజాగ్ పోర్టులో ఒకటో నెంబర్ జెండాను ఎగరవేశారు. పలు విమానాలు, రైళ్లు రద్దయ్యాయి. పాతగాజువాక, షీలానగర్, సింధియా, భగత్‌సింగ్‌నగర్, ఎల్లపువానిపాలెం, నరవ ప్రధాన రహదారులు పూర్తిగా నీటమునిగాయి. ఆనందపురం మండలంలోని పాడుగుపాలెం, గొట్టిపల్లి, బిపివి కల్లాలు, చందక గ్రామాల్లో వరి పంట నీటమునిగింది. పూల తోటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అనకాపల్లి జిల్లాలోనూ వర్ష బీభత్సం నెలకొంది. చోడవరం, నక్కపల్లి మండలాల్లోని లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. పలుచోట్ల ఇళ్లు స్వల్పంగా దెబ్బతిన్నాయి.

అంతటా భయం.. భయం

తీవ్ర గాలులు, పెనుతుపానుతో ప్రజలు తీవ్ర భయాందోళన చెందారు. విశాఖలో 8 పునరావాస కేంద్రాల్లో 140 మందిని ఉంచారు. అత్యధిక మంది ప్రజలు తమ బంధువుల ఇళ్లకు వెళ్లిపోయారు.

వన్‌టౌన్‌లో..
ఇంట్లోకి చేరిన నీటిని తోడుతున్న వృద్ధుడు

తుపాను ప్రభావిత ప్రాంతాలైన తోటగరువు, చినగదిలి, ఆరిలోవ, మారికవలస, మాధవధార, మహారాణిపేట, మేఘాద్రిగెడ్డ సమీప ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలపై అధికారులు దృష్టిసారించారు. యారాడ, రుషికొండ, ఆర్‌కె బీచ్, సాగర్‌నగర్ తదితర చోట్ల జన రాకపోకలను పూర్తిగా నిషేధించారు. అధికారిక సమాచారం ప్రకారం.. విపరీతమైన గాలులకు 119 చెట్లు విశాఖలో కూలిపోయాయి. 10 చోట్ల ఇళ్ల గోడలు విరిగిపడ్డాయి. గ్రామీణ ప్రాంతంలో 14 చెరువుల్లో నీరు ప్రమాదకర స్థాయికి చేరింది. మేఘాద్రిగెడ్డ రిజర్వాయర్‌లోకి ఏడు వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరడంతో మంగళవారం సాయంత్రం జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ స్వయంగా ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. తక్షణమే అక్కడ బారికేడ్లను నిర్మించాలని రెవెన్యూ, పోలీస్ సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు. జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిరప్రసాద్ కలెక్టరేట్‌లోనే మంగళవారం రాత్రి బస చేసి తుపాను తీవ్రత, ప్రజల మిగతా 2లో..

నీటమునిగిన కెఆర్ఎం కాలనీ

ఆదిరెడ్డిపాలెం వద్ద బ్రిడ్జిపై నుంచి వెళ్తున్న నీరు

పావన మూర్తి మృతి తీరని లోటు

▶ వార్త 2లో..

కొనసాగుతున్న రైళ్ల రద్దు

▶ వార్త 2లో..

రక్షణ గోడలు నిర్మించాలి : సిపిఎం

▶ వార్త 3లో..

అదాని స్మార్ట్ మీటర్లు, భూ కేటాయింపులపై

విచారణ జరపాలి

ప్రభుత్వానికి ఇఎఎస్.శర్మ లేఖ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : రాష్ట్రంలో అదానీ గ్రూపుతో గత ప్రభుత్వాలు చేసుకున్న పలు కీలక ఒప్పందాలు, స్మార్ట్ మీటర్ల అంశంపై నిష్పాక్షిక విచారణ జరిపించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వ మాజీ కార్యదర్శి ఇఎఎస్.శర్మ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, ఇంధన శాఖ కార్యదర్శికి లేఖ రాశారు. ఆ వివరాలను మంగళవారం మీడియాకు వెల్లడించారు. ముందున్న ప్రభుత్వం ఎంచుకున్న అదానీ స్మార్ట్ మీటర్ల కారణంగా రాష్ట్రంలోని విద్యుత్ వినియోగదారులు అధిక ఛార్జీలు భరించాల్సి వస్తోందని, ఈ విషయంలో ప్రస్తుత ప్రభుత్వం నిశ్శబ్దంగా ఉండటం బాధాకరమని ఆయన లేఖలో ప్రధానంగా ప్రస్తావించారు. విశాఖపట్నంలోని మధురవాడలో డేటా సెంటర్ ఏర్పాటు ముసుగులో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం వేలాది కోట్ల విలువైన 270 ఎకరాల కొండ పోరంబోకు భూమిని చట్టవిరుద్ధంగా అదాని గ్రూప్‌నకు కట్టబెట్టిందని తెలిపారు. తక్షణమే ఆ భూమిని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సంస్థ ఎపిఎండిసి మధ్యప్రదేశ్‌లోని సులియారీ బొగ్గు గని మైనింగ్ లీజును తీసుకుని కేంద్ర ప్రభుత్వ ప్రమేయంతో ఆ మైనింగ్ పనిని 2021-22లో అదానికి అప్పగించిందని శర్మ తెలిపారు. ఈ కారణంగా రాష్ట్ర ప్రభుత్వంపై పడిన అదనపు ఆర్థిక భారంపై నిష్పాక్షికమైన దర్యాప్తు చేయించాలని కోరారు. అదానికి అప్పగించిన మైనింగ్ పనిని రద్దు చేసి ఆ బాధ్యతను కేంద్ర ప్రభుత్వ సంస్థలకు అప్పగించాలని సూచించారు. 2014 నుంచి రాష్ట్రంలో వివిధ ప్రభుత్వాలు అదాని కంపెనీలకు భూములను, ఇతర వనరులను ఉదారంగా కేటాయించిన సందర్భాలు ఎన్నో మిగతా 2లో..

పునరావాస కేంద్రంలో ఆకలి కేకలు

ముత్యాలమ్మపాలెం, తిక్కవానిపాలెం మత్స్యకారులకు ఇబ్బందులు

గ్యాస్ స్టవ్, వంట పాత్రలు తెచ్చి చేతులు దులుపుకున్న ప్రభుత్వ యంత్రాంగం

ప్రజాశక్తి - పరవాడ : తుపాను బాధితులకు పునరావాస కేంద్రాల్లో అన్ని సౌకర్యాలూ కల్పించామన్న ప్రభుత్వ మాటలు ఉత్తివేనని తేల్చిచెప్పే ఉదంతమిది. మొంథా తుపాను ప్రభావంతో పరవాడ మండల తీరప్రాంత ముత్యాలమ్మపాలెం, తిక్కవానిపాలెం గ్రామాల మత్స్యకార కుటుంబాలను ప్రభుత్వం పునరావాస కేంద్రాలకు తరలించింది. అయితే అక్కడ వారు ఆకలి, దాహం, అసౌకర్యాలతో తీవ్ర ఇబ్బందిపడ్డారు. ముత్యాలమ్మపాలెం పునరావాస కేంద్రంలో సుమారు 400 మంది మత్స్యకార కుటుంబాలు ఉండగా ఉదయం 11 గంటలు దాటినా తాగునీరు, అల్పాహారం, పిల్లలకు పాలు, బిస్కెట్లు ఇలా ఏవీ అందించలేదు. దీంతో మహిళలు, పిల్లలు ఆకలితో అలమటించారు. 'రాత్రంతా గాలి, వర్షాలతో భయపడి ఇక్కడికి వచ్చాం. ఇప్పుడు ఆకలితో మరింత బాధపడుతున్నాం' అని ఒక మహిళ కన్నీటి పర్యంతమైంది. చివరికి కొంతమందికి మాత్రమే అధికారులు ఉప్మా అందించారు. మధ్యాహ్నం భోజనం ఏర్పాట్లు ఆలస్యం కావడంతో చిన్నపిల్లలు, వృద్ధులు ఆకలితో ఇబ్బందిపడ్డారు. పునరావాస కేంద్రాల్లో వెంటిలేషన్ కొరవడింది. మరుగుదొడ్ల సదుపాయాలు కూడా లేవు. దీంతో మహిళలు ఇబ్బంది పడ్డారు. మరో వైపు తీరంలోని పడవలు, వలలు కొట్టుకుపోతాయని మత్స్యకారులు ఆందోళన చెందారు.

తుపాను బాధితులకు సర్దిచెబుతున్న అధికారులు

తప్పుడు సమాచారంతో తిప్పలు

కుటుంబానికి 25 కిలోల బియ్యం, రూ.3 వేలు ఇస్తారని ఒక వ్యక్తి మైక్ ద్వారా ప్రకటించడంతో చాలామంది ఆశతో పునరావాస కేంద్రాలకు చేరుకున్నారు. కానీ ఎటువంటి మిగతా 2లో..

మొంథా బీభత్సం

మొదటి పేజీ తరువాయి..

అదాని స్మార్ట్ మీటర్లు, భూ కేటాయింపులపై విచారణ జరపాలి

ఉన్నాయని పేర్కొన్నారు. ఆయా విషయాలపై సమగ్ర విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదాని గ్రూప్‌తో జరిగిన అన్ని ఒప్పందాలపై, ముఖ్యంగా స్మార్ట్ మీటర్ల విషయంలో వినియోగదారులపై పడుతున్న అదనపు భారంపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించి, ప్రజా ప్రయోజనాలను కాపాడాలని శర్మ తన లేఖలో విజ్ఞప్తి చేశారు.

తుపాను బాధితులతో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు గనిశెట్టి

పునరావాస కేంద్రంలో ఆకలి కేకలు

సహాయమూ ఇప్పటివరకు అందలేదని వారు వాపోయారు.

ఎమ్మెల్యే పంచకర్ల భరోసా

ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ముత్యాలమ్మపాలెం పునరావాస కేంద్రాన్ని సందర్శించారు. ఎవ్వరూ ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లూ చేస్తున్నామని, ఆహారం, పాలు, బిస్కట్లు, తాగునీరు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

తుపాన్ బాధితులను ఆదుకోవాలి : సిఐటియు

ముత్యాలమ్మపాలెం, తిక్కవానిపాలెం గ్రామాలలో ఏర్పాటు చేసిన తుపాను బాధితుల సహాయక శిబిరాలను మంగళవారం సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గనిశెట్టి సత్యనారాయణ సందర్శించారు. శిబిరంలో ఉన్న మత్స్యకారులతో మాట్లాడి సహాయక చర్యలు గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా గనిశెట్టి మాట్లాడుతూ సహాయక శిబిరాల్లో 11.30 గంటల వరకు కనీసం ఉప్మా కూడా పెట్టలేదన్నారు. తిక్కవానిపాలెం శిబిరంలో వంట కూడా చేయలేదని తెలిపారు. కేవలం గ్యాస్ స్టవ్, వంట పాత్రలు మాత్రమే ఈ శిబిరంలో ఉంచారన్నారు. పేరుకే సహాయక శిబిరాలు ఏర్పాటు చేసి అధికారులు చేతులు దులుపుకోవడం దారుణమన్నారు.

కొనసాగుతున్న రైళ్ల రద్దు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : మొంథా తుపాను నేపథ్యంలో వాల్తేరు రైల్వే డివిజన్ మార్గాల్లో నడిచే పలు రైళ్లను మూడు రోజులపాటు అధికారులు రద్దు చేశారు. ఈ క్రమంలో అక్టోబర్ 28న విశాఖ నుంచి బయలుదేరాల్సిన 12727 విశాఖపట్నం - హైదరాబాద్ గోదావరి ఎక్స్‌ప్రెస్, 22203 విశాఖపట్నం - సికింద్రాబాద్ దురంతో ఎక్స్‌ప్రెస్, 20811 విశాఖపట్నం - నాందేడ్ ఎక్స్‌ప్రెస్, 12739 విశాఖపట్నం - సికింద్రాబాద్ గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్, 20805 విశాఖపట్నం - న్యూ ఢిల్లీ ఎపి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, 17220 విశాఖపట్నం - మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్, 18519 విశాఖపట్నం ఎల్‌టిటి ఎక్స్‌ప్రెస్, 12861 విశాఖపట్నం - మహబూబ్‌నగర్ ఎక్స్‌ప్రెస్, 18515 విశాఖపట్నం - కిరండూల్ నైట్ ఎక్స్‌ప్రెస్, 17244 రాయగడ - గుంటూరు ఎక్స్‌ప్రెస్ (రాయగడ నుండి), 11020 భువనేశ్వర్ - ముంబై కోణార్క్ ఎక్స్‌ప్రెస్ (భువనేశ్వర్ నుండి), 12806 లింగంపల్లి - విశాఖపట్నం జన్మభూమి ఎక్స్‌ప్రెస్ (లింగంపల్లి నుండి), 18046 హైదరాబాద్ - శాలిమార్ ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్ (హైదరాబాద్ నుండి), 17016 సికింద్రాబాద్ - భువనేశ్వర్ విశాఖ ఎక్స్‌ప్రెస్ (సికింద్రాబాద్ నుండి), 12704 సికింద్రాబాద్ - హౌరా ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ (సికింద్రాబాద్ నుండి), 17243 గుంటూరు - రాయగడ ఎక్స్‌ప్రెస్ (గుంటూరు నుండి), 07165 హైదరాబాద్- భువనేశ్వర్ స్పెషల్ ఎక్స్‌ప్రెస్ (హైదరాబాద్ నుండి), 17480 తిరుపతి - పూరీ ఎక్స్‌ప్రెస్ (తిరుపతి నుండి), 18522 కడప - విశాఖపట్నం తిరుమల ఎక్స్‌ప్రెస్ (కడప నుండి) రద్దయ్యాయి. 29న 17220 విశాఖపట్నం - మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్, 18516 కిరండూల్ - విశాఖపట్నం నైట్ ఎక్స్‌ప్రెస్, 17244 రాయగడ - గుంటూరు ఎక్స్‌ప్రెస్, 07166 భువనేశ్వర్ - హైదరాబాద్ స్పెషల్ ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 30న 18520 లోకమాన్య తిలక్ టెర్మినల్ - విశాఖపట్నం ఎల్‌టిటి ఎక్స్‌ప్రెస్, 11019 సిఎస్‌టి ముంబై - భువనేశ్వర్ కోణార్క్ ఎక్స్‌ప్రెస్, 17479 పూరీ - తిరుపతి ఎక్స్‌ప్రెస్‌లను రద్దు చేశారు. పలు సుదూర ప్రాంత రైళ్లను దారి మళ్లించారు.

పావన మూర్తి మృతి తీరని లోటు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ప్రొఫెసర్ సి.పావన మూర్తి (94) మరణం తీరని లోటు అని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతామోహన్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైజాగ్‌లో మంచి స్కాలర్‌గా, దళిత నాయకునిగా, గొప్ప అంబేద్కరిస్టుగా పావనమూర్తి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారని తెలిపారు. నిరుపేద విద్యార్థులందరికీ సాయం చేశారన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

తీరంలో ఎగిసిపడుతున్న అలలు

(మొదటి పేజీ తరువాయి..)

పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకున్నారు. జిల్లాలో మంగళవారం ఒక్కరోజే 11 ప్రాంతాల్లో 246.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా పద్మనాభంలో 69 మిల్లీమీటర్లుగా ఉంది.

దక్షిణంలో పరిస్థితి దయనీయం

కలెక్టరేట్ : విశాఖ దక్షిణ నియోజవర్గం పరిస్థితి దయనీయంగా మారింది. పలుచోట్ల చెట్లు కూలాయి. ఎవిఎన్ కళాశాల రోడ్డులో గోడ కూలిపోయి దానిని ఆనుకొని ఉన్న ఆటోపై పడింది. దీంతో ఆటో ధ్వంసమైంది. పూర్ణామార్కెట్, బౌరాడ రోడ్డు, లక్ష్మీ నగర్ కాలనీ, ప్రసాద్ గార్డెన్స్ లోతట్టు ప్రాంతాలు నీటి ముంపునకు గురయ్యాయి. ఇందిరా ప్రియదర్శిని స్టేడియం చుట్టూ ఉన్న రోడ్లు జలమయం అయ్యాయి. స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అధికారులతో కలిసి 30, 31, 35, 36, 37, 38, 39 వార్డులలో వర్షంలో తడుస్తూ పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జివిఎంసి జోన్ 4 కమిషనర్ మల్లయ్య నాయుడు, మహారాణిపేట తహశీల్దార్ పాత్రుడు, ఇతర అధికారులు ఉన్నారు.

స్పెషల్ సిఎస్ సమీక్ష

స్పెషల్ సిఎస్ అజయ్ కుమార్ జైన్ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటికే ప్రమాద ప్రాంతాలను గుర్తించి ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించామన్నారు. రాబోయే 24 గంటలూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ఎంపీ ఎం.శ్రీ భరత్ పాల్గొన్నారు.

ఎంవిపి.కాలనీ : తుపాను నేపథ్యంలో నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సిటీ ఆపరేషన్స్ సెంటర్ ద్వారా తుపాను ప్రభావిత ప్రాంతాలను జివిఎంసి అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి, ఎస్ఎస్. వర్మలతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన ఛాంబర్లో గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, అందరు జోన్ల కమిషనర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.

కలెక్టర్ సుడిగాలి పర్యటన

విశాఖ నగరంలోని తుపాను ప్రభావిత ప్రాంతాలను జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ పరిశీలించారు. మంగళవారం ఉదయం కైలాసపురం, శాంతినగర్, కస్తూరినగర్, మాధవధార అంబేద్కర్ కాలనీల్లో తుపాను పరిస్థితిని సమీక్షించి, అధికారులను, ప్రజలను అప్రమత్తం చేశారు. కొండచరియలు విరిగిపడిన ప్రాంతాలను పరిశీలించి అక్కడి పరిస్థితిని సమీక్షించారు. ఇలాంటి సమయంలో కొండవాలు ప్రాంతాల్లో ఉండటం ప్రమాదకరమని, దయచేసి సమీపంలోని నివాసితులందరూ పునరావాస కేంద్రాలకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక సచివాలయంలో సిబ్బంది అందుబాటులో ఉంటారని, ఎలాంటి సహాయమైనా అందిస్తారని సూచించారు. పునరావాస కేంద్రాల్లో అన్ని రకాల వసతులు కల్పించామని, పరిస్థితులు మారే వరకు అందరూ అక్కడ తలదాచుకోవాలని చెప్పారు. మాధవధార అంబేద్కర్ కాలనీలోని వాంబే గృహ సముదాయాలను సందర్శించి అక్కడ పరిస్థితులను గమనించారు. పాక్షికంగా దెబ్బతిన్న గోడను పరిశీలించి అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదకర స్థితిలో ఉన్న ప్రజలందరినీ పునరావాస కేంద్రాలకు తరలించాలని స్థానిక అధికారులను, సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఆయన వెంట జోనల్ ప్రత్యేకాధికారి మాధవి, రెవెన్యూ, ఇతర అధికారులు ఉన్నారు.

పోలీసు హెచ్చరికలు

180 హెక్టార్లలో మునిగిన వరి పంట

ప్రజాశక్తి - అనకాపల్లి : తుఫాను కారణంగా కురుస్తున్న వర్షాలకు అనకాపల్లి జిల్లాలో ఎనిమిది మండలాల్లోని 27 గ్రామాలలో 180 హెక్టార్లలో వరి పంట నీట మునిగినట్టు జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు తెలిపారు. అనకాపల్లి, దేవరాపల్లి, సబ్బవరం, చీడికాడ, చోడవరం, నర్సీపట్నం, నాతవరం, ఎస్.రాయవరం మండలాల్లోగల గ్రామాల్లో ఈ పంట నీటి ముంపునకు గురైందన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, జిల్లా వ్యవసాయ అధికారులు పరిరక్షణలో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా పంట నష్టాన్ని నివారించవచ్చని తెలియజేశారు. రైతులకు అవగాహన కల్పిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.

కొండవాలు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

IN THE HON'BLE COURT OF THE II ADDL. DISTRICT JUDGE AT : VISAKHAPATNAM
IA 97/2020 AS 19/2020

Between:
Gorle Gidionu @ Ramu Naidu and another
...Appelleants/Defendents
And
Karra John
...Respondent/Plaintiff

NOTICE

To,
Karra John
S/o Nageswara Rao, Christian, Age 30, D.No.5-5-6, Kamakshi Nagar, Kancharapalem, Visakhaapatnam.

Please take notice that the above named appallents/ defendants has instituted the above IA against you and the same stands posted to **17-11-2025 at 10.30 am** for your apperence on that days your personally or through Advocate attend before the Hon'ble Court **at 10.30 a.m** failing which the matter will be heard and determined in your absence basing on the meterial avialable in the Hon'ble court.

(By Order of the Hon'ble Court)
M.V.RAJESH
Advocate, Visakhapatnam-03
Cell: 9849251636
Dt.29-10-2025

IN THE HON'BLE COURT OF THE II ADDL. DISTRICT JUDGE AT : VISAKHAPATNAM
AS 19/2020

Between:
Gorle Gidionu @ Ramu Naidu and another
...Appelleants/Defendents
And
Karra John
...Respondent/Plaintiff

NOTICE

To,
Karra John
S/o Nageswara Rao, Christian, Age 30, D.No.5-5-6, Kamakshi Nagar, Kancharapalem, Visakhaapatnam.

Please take notice that the above named appallents/ defendants has instituted the above AS against you and the same stands posted to **17-11-2025 at 10.30am** for your apperence on that days your personally or through Advocate attend before the Hon'ble Court **at 10.30 a.m** failing which the matter will be heard and determined in your absence basing on the meterial avialable in the Hon'ble court.

(By Order of the Hon'ble Court)
M.V.RAJESH
Advocate, Visakhapatnam-03
Cell: 9849251636
Dt.29-10-2025

మహారాజశ్రీ యలమంచిలి సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.No. 37/2023, O.S.No. 330/2022

DHR : సర్వసిద్ధి నూకరాజు
JDR : మామిడి సత్యన్నారాయణ
JDR : మామిడి సత్యన్నారాయణ
తండ్రి అప్పారావు,
R/o.గుర్రాజుపేట గ్రామం,
H/o. గుడివాడ, ఎస్.రాయవరం మండలం,
అనకాపల్లి జిల్లా.
పూర్వపు విశాఖపట్నం జిల్లా.

నోటీసు

పైనెంబరు అమలులో JDRకు ఎన్నిమార్లు 0.21 r 64 & 66 ప్రకారం వేలం నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, శ్రీకోర్టు వారు ఆర్డరు ప్రకారం పేపరు పబ్లికేషన్ మూలకంగా 0.21 r 64 & 66 నోటీసు జారీ చేస్తూ, అటు పిమ్మట ఈ అమలు పిటిషన్‌లో చూపిన షెడ్యూల్డు ఆస్తి వేలం చేస్తూ **వాయిదా తేది: 20-11-2025** తెలియజేస్తూ.

(శ్రీకోర్టు వారు ఉత్తర్వులు ప్రకారం)
యల్లపు నాగేశ్వరరావు
అడ్వకేట్, యలమంచిలి.
యలమంచిలి
తే:28-10-25
సెల్: **9553383837**

IN THE HON'BLE COURT OF THE II ADDL. DISTRICT AND SESSIONS JUDGE cum M.A.C.T. AT: VISAKHAPATNAM
M.O.P.159/2013

Between:
Doddi Latha & 2 others
...Petitioners
And:
Amar Kumar Thivari & 2 others
...Respondents

MOP NOTICE

To,
R-2: P. ASHOK, S/o. Jeiyara,
D.No.7-36, Pedagantyada,
Gajuwaka Village, Visakhapatnam
(Owner of Crane Old No. GJ1/HC/0079,
New No. AP 31 BK 5779)

Please take notice that the above named petitioners herein has filed the above M.O.P. against you and other respondents claiming compensation and the matter stands posted to **14-11-2025** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **14-11-2025** at **10:30 A.M.** in the above Court, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
D. SATYANARAYANA,
G.V.A. KISHORE,
Advocates, Visakhapatnam.

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో...

అధికారులు, ప్రజాప్రతినిధుల పరిశీలన

ప్రజాశక్తి-యంత్రాంగం

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు మంగళవారం పర్యటించి పరిశీలించారు.

భీమునిపట్నం : జివిఎంసి 4వ వార్డు పరిధి మంగమారిపేటలో మత్స్య శాఖ అభివృద్ధి అధికారి ఆర్.ఈశ్వరరాజు, సాగరమిత్రలు పరిశీలించారు. టిడిపి నాయకుడు పాసి నరసింగరావు పాల్గొన్నారు.

మధురవాడ : రుషికొండ, సీతకొండ తదితర ప్రాంతాల్లో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పర్యటించారు. బీచ్‌లోకి సందర్శకులను వెళ్లనివ్వకుండా కట్టడి చేయాలని, రాళ్లు రోడ్డుపైకి పడే కొండ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి పాల్గొన్నారు.

కొమ్మాది: జివిఎంసి 5వ వార్డు పరిధి శారదనగర్, అయ్యప్పనగర్, సాయిరాంకాలనీ, స్వయంకృషినగర్ వంటి కొండవాలు ప్రాంతాలలో కార్పొరేటర్ మొల్లి హేమలత పర్యటించారు. స్థానికంగా ఉన్న సమస్యలను జివిఎంసి అధికారులకు వివరించి మారికవలసలోని కళ్యాణ మండపంలో ప్రత్యేక పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. వార్డు పరిధిలోని జెఎన్ఎన్‌యుఆర్ఎం పిపి-1 కాలనీలో జలమయమైన రహదారులను కార్పొరేటర్ మొల్లి హేమలత, జోనల్ కమిషనర్ కె.కనకమహాలక్ష్మి పరిశీలించారు. నీటి ప్రవాహానికి అడ్డుగా రహదారిపై ఉన్న ఓ కళాశాల గోడను గుర్తించి, యాజమాన్యంతో చర్చించి, జెసిబి సాయంతో కాలువను ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇ శాంతిరాజు, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ రాజా రవి, డిఇ మణికుమార్, ఎఇ తిరుమలరావు పాల్గొన్నారు.

పెందుర్తి : మండలంలోని జెఎన్ఎన్‌యుఆర్ఎం కాలనీ, బాపూజీ నగర్, మేఘాద్రి డామ్ తదితర ముంపునకు గురైన ప్రాంతాల్లో అధికారులు పర్యటించారు. స్థానికుల సమస్యలనడిగి తెలుసుకున్నారు. మేఘాద్రి రిజర్వాయర్‌ను జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ పరిశీలించారు. ముంపునకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అధికారులకు వివరించారు. తహశీల్దార్ వెంకట అప్పారావు పాల్గొన్నారు. మేఘాద్రి డ్యాం చుట్టూ ఎవరు వెళ్లకుండా రహదారులను సిఐ అశోక్‌కుమార్ మూసివేశారు.

సీతమ్మధార : జివిఎంసి 46వ వార్డు పరిధి కస్తూరినగర్ కొండవాలు ప్రాంతంలో మట్టిచరియలు విరిగిపడ్డాయి. వైసిపి జిల్లా అధ్యక్షులు కెకె.రాజు, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ పర్యటించి పరిశీలించారు. మొల్లి అప్పారావు, సేనాపతి అప్పారావు పాల్గొన్నారు. జివిఎంసి 25వ వార్డు పరిధి బిటిఆర్ కాలనీలోని జెఎన్ఎన్‌యుఆర్ భవనాలను సారిపిల్లి గోవింద్ పరిశీలించారు. సమస్యగా ఉన్న ఇళ్లకు చెందిన ప్రజలకు జివిఎంసి ప్రాథమిక పాఠశాలలో పునరావాసం కల్పించారు. కార్యక్రమములో తహశీల్దార్ ప్రసాద్, సిఐ వెంకట రమణ పాల్గొన్నారు. ఉత్తర నియోజకవర్గంలో ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు పర్యటించి పరిస్థితులను పరిశీలించారు. కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్, ఉషాకిరణ్ పాల్గొన్నారు.

వెల్లంకిలో పరిశీలిస్తున్న సిపి

ఆనందపురం: మండలంలోని పేకేరు, చిర్లపాలెం, పూర్వవాని చెరువు, దత్తపు చెరువు పరిసర ప్రాంతాలను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పరిశీలించారు. ముంపు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు సురక్షిత ప్రదేశాలకు వెళ్లేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో తహశీల్దార్ శ్రీనుబాబు, ఎంపిడిఒ జానకి పాల్గొన్నారు. మండలంలోని పొడుగుపాలెం, గొట్టిపల్లి, కుసులువాడ గ్రామాలను మండల వ్యవసాయ అధికారి సంధ్యా రత్నప్రభ మంగళవారం సందర్శించారు. ముంపునకు గురైన వరి పంటను పరిశీలించారు.

వేపగుంట: జివిఎంసి 93వ వార్డు పరిధి సాయి దుర్గా నగర్ కాలనీ ముంపునకు గురికావడంతో కార్పొరేటర్ రాపర్తి కన్న పరిశీలించారు. జివిఎంసి ఇఇతో కలిసి పరిశీలించారు.

తగరపువలస : జివిఎంసి 2వ వార్డులో లోతట్టు ప్రాంతాలైన చిల్లపేట సుఖీభవ కాలనీ ముంపునకు గురికావడంతో కార్పొరేటర్ గాడు చిన్నికుమారిలక్ష్మి, జివిఎంసి జోనల్ కమిషనర్ అయ్యప్పనాయుడు, ఎఇ పరిశీలించారు. జెసిబి సహాయంతో పూడికను తీయించి వర్షపు నీటిని బయటికి పంపించారు. భీమిలి మండలం మజ్జిపేట, దాకమర్రి, మజ్జివలస, టి.నగరపాలెంలో ఉద్యానవన శాఖ అధికారులు పర్యటించారు. బొప్పాయి, అరటి, జామ తోటల్లో నీరు నిల్వ ఉండ కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఉద్యాన శాఖ అధికారి భాను పుష్పా లీలావతి వివరించారు.

గాజువాక : గాజువాకలోని లోతట్టు ప్రాంతాలు, యారాడ తీర ప్రాంతం, తుపాన్ ప్రభావిత ప్రాంతాలను గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రత్యక్షంగా పరిశీలించి, బాధితులను పరామర్శించారు. గాజువాక జోనల్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, పజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్ రెడ్డి, జోనల్ కమిషనర్ శేషాద్రి, సౌత్ ఏసిపి శ్రీనివాస్ పాల్గొన్నారు.

గోపాలపట్నం : జివిఎంసి 89వ వార్డు పరిధి కొత్తపాలెం శివారు ప్రాంతాలు జలమయం కావడం, మేఘాద్రి గెడ్డ రిజర్వాయర్ గేట్లు ఎత్తివేయడంతో వరదనీరు ప్రవాహం వల్ల కొత్తపాలెం నరవ ప్రధాన రహదారి జలమయం కావడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఈ ప్రాంతాలను ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గణబాబు పరిశీలించారు. నీటి మళ్లింపు చర్యలు చేపట్టి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో ఏర్పాటుచేసిన 19 పునరావాస సహాయక శిబిరాలను సందర్శించి బాధితులతో మాట్లాడారు. ఈ పర్యటనలో గోపాలపట్నం మండలం స్పెషల్ ఆఫీసర్ మాధవి, జోనల్ కమిషనర్ శంకరరావు పాల్గొన్నారు.

పద్మనాభం : గోస్తనీ నది పరివాహక ప్రాంతాన్ని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పరిశీలించారు. పాండ్రంగి గ్రామ సచివాలయంలో తహశీల్దార్ కె.ఆనందరావు, ఎంపిడిఒ కె.రూపేష్, మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటచలం, గ్రామీణ నీటి సరఫరా ఎఇ హరీష్, ఇతర అధికారులతో మాట్లాడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కె.రమణ, కె.దామోదరరావు పాల్గొన్నారు.

మండలంలో ప్రత్యేక అధికారి జ్ఞానవేని, తహశీల్దార్ ఆనందరావు, ఎంపిడిఒ రూపేష్, మండల వ్యవసాయ అధికారి ఎం.వెంకటాచలం పర్యటించారు. మద్ది గ్రామానికి సమీపంలో ఉన్న చెరుకు కాటా వద్ద పల్లిగెడ్డ నీరు రోడ్డుపైకి రావడంతో రాకపోకలకు అంతరాయం కలగడాన్ని పరిశీలించారు. కొన్ని గ్రామాల్లో వరి పంట పూర్తిగా పడిపోయిందని కొంతమంది రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

రక్షణ గోడలు నిర్మించాలి : సిపిఎం జిల్లా కార్యదర్శి జగ్గునాయుడు

ప్రజాశక్తి -ములగాడ : విశాఖ నగరంలో కొండవాలు ప్రాంతాల ప్రజల ప్రాణాలు, ఆస్తి రక్షణకు రక్షణ గోడలు నిర్మించాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు డిమాండ్ చేశారు. జివిఎంసి 63వ వార్డు పరిధి క్రాంతినగర్‌లో సిపిఎం కార్యకర్తలతో కలిసి మంగళవారం జగ్గునాయుడు పర్యటించారు. బాధితులను పరామర్శించారు. జరిగిన నష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా కొండవాలు ప్రాంతాల ప్రజలకు రక్షణ కల్పించక పోవడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, జివిఎంసి అధికారులు ప్రజలనుంచి పన్నులు వసూలు చేయడానికి చూపిస్తున్న తపన, మౌలిక సదుపాయాలు కల్పనకు చూపించడం లేదని విమర్శించారు. దీని వల్ల దశాబ్దాలుగా కొండవాలు ప్రాంతాల ప్రజలకు రక్షణ లేకుండా పోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కొండలపై కొలువైన సంపన్నులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్న పాలకులు, పేదలపై తీవ్ర వివక్షత చూపుతున్నారని విమర్శించారు. జివిఎంసి పాలకవర్గం, కమిషనర్ వెంటనే జోక్యం చేసుకొని, కొండవాలు ప్రాంతాల్లో అవసరమైన రక్షణ గోడలు నిర్మించాలని, ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాలు, ప్రమాదాలు నివారించాలని కోరారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ పర్యటనలో సిపిఎం మల్కాపురం జోన్ కమిటీ నాయకులు పివి భాస్కరరావు, ఎన్.శ్రీనివాసరావు, ఎం.ఆదినారాయణ, ఆర్.నాగేశ్వరరావు, ఎస్.ఏసుబాబు, జి.దుర్గాప్రసాద్, ఎస్.ఈశ్వరరావు, కోన నాగేశ్వరరావు, ఎస్.తాతబుజ్జి, డిఎంఎస్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కొండవాలు ప్రాంతాల్లో పర్యటిస్తున్న జగ్గునాయుడు

ట్రాఫిక్ నియంత్రణలో 'డివైఎఫ్ఐ'

ట్రాఫిక్‌ను నియంత్రణ చేస్తున్న డివైఎఫ్ఐ కార్యకర్తలు

ప్రజాశక్తి -ములగాడ : తుపాను కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు కల్వర్టులు, కాలువల నుండి పొంగి పొర్లుతున్న వర్షపు నీరు సింధియా -గాజువాక రోడ్డులో మల్కాపురం పోలీస్ స్టేషన్ ఎదురుగా చెరువును తలపించేలా నిలిచిపోయింది. ఆ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో డాక్‌యార్డ్, నేవల్ బేస్, షిప్‌యార్డు, హెచ్‌పిసిఎల్, కోరమండల్ తదితర పరిశ్రమలకు వెళ్లాల్సిన ఉద్యోగులు కార్మికులు, నగరం నుండి గాజువాక, గాజువాక నుండి నగరానికి వెళ్లాల్సిన ప్రయాణికులు యారాడ రోడ్డు, చింతల లోవ, క్రాంతి నగర్, త్రినాధపురం మీదుగా ప్రయాణాలకు ఉపక్రమించారు. భారీ ఎత్తున వాహనాలు రావడంతో ఇరువైపులా సుమారు అర కిలోమీటర్ పరిధిలో ట్రాఫిక్ పూర్తిగా నిలిచిపోయింది. ట్రాఫిక్ పోలీసులు అందుబాటులో లేకపోవడంతో క్రాంతినగర్ డివైఎఫ్ఐ కార్యకర్తలు రంగంలోకి దిగి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. డ్యూటీలకు వెళ్లలేమోనని ఆందోళన చెందిన ఉద్యోగులు, కార్మికులు ఊపిరి పీల్చుకొని డివైఎఫ్ఐ కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ (భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య) నాయకులు ఎం.కిరణ్ కుమార్, రొక్కం సమీన్, ఎస్.వాసు, జి.నరేష్, గంటా దాసు, కోటేశ్వరరావు, ప్రేమ్‌కుమార్, ఎస్.నవీన్, పి.శ్రీనివాసరావు, చాకలి సురేష్, సిమ్మి గౌరినాయుడు, శరగడం రవితేజ, పున్నాన కనకారావు, మోసి, గణేష్ తదితర 30 మంది కార్యకర్తలు వాలంటీర్లుగా పనిచేశారు.

ఆరిలోవలో కొండచిలువ కలకలం

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 12వ వార్డు పరిధి ఆరిలోవ క్రాంతినగర్‌లో ఇళ్ల పక్కన కాలువలో మంగళవారం ఉదయం సుమారు 15 అడుగుల పొడవున్న కొండచిలువ కలకలం రేపింది. కొండచిలువను చూసిన స్థానికులు ఒక్కసారి భయభ్రాంతులకు గురయ్యారు. స్థానికులు ఫిర్యాదు మేరకు అటవీ సిబ్బంది వచ్చి పామును పట్టుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో అది గోడ రంధ్రంలోకి దూరడంతో దానిని పట్టుకోలేక సిబ్బంది వెనుతిరిగారు. దీంతో స్థానికులే సాహసం చేసి బలవంతంగా తోక పట్టుకొని లాగి కొండ చిలువను బంధించారు. అటవీశాఖ సిబ్బంది నిర్లక్ష్యం పట్ల స్థానికులు అసహనం వ్యక్తం చేశారు.

కోళ్ల ఫారం పరిశీలన

ప్రజాశక్తి- ఆనందపురం: ఆనందపురం పంచాయతీ పరిధిలోని 24 కాలనీలో కోళ్ల ఫారం కారణంగా 100 కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని, దుర్వాసన, ఈగలు, దోమలతోపాటు అనారోగ్య సమస్యలు తీవ్రంగా పెరిగిపోతున్నాయని స్థానికుల ఫిర్యాదు మేరకు మంగళవారం జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అసిస్టెంట్ ఇంజినీర్ సూర్యకళ ప్రత్యక్షంగా పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ, కోళ్ల ఫారం నుంచి వచ్చే దుర్వాసనతో జీవించడం కష్టంగా ఉందని, చనిపోయిన కోళ్లను కుక్కలు లాగి తెచ్చి ఇళ్ల ముందు పడేస్తున్నాయని, దీని వల్ల దోమలు, ఈగలు పెరిగి టైఫాయిడ్, వైరల్ ఫీవర్, చర్మ వ్యాధులు వస్తున్నాయని వెంటనే ఈ ఫారాన్ని తొలగించాలని కోరారు. దీనిపై సూర్యకళ స్పందిస్తూ రిపోర్టును సిద్ధం చేసి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు అందజేస్తామని, తక్షణమే చర్యలు తీసుకునేలా ప్రయత్నిస్తామని చెప్పారు.

మేఘాద్రి రిజర్వాయర్ గేట్లు ఎత్తివేత

ప్రజాశక్తి -గోపాలపట్నం : గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో మేఘాద్రిగెడ్డ రిజర్వాయర్‌లో నీటి ప్రవాహం గణనీయంగా పెరిగింది. వరద నీరు అధికంగా వచ్చి చేరడంతో రిజర్వాయర్ నీటి మట్టం పూర్తిస్థాయికి చేరడంతో ముందస్తు చర్యగా అధికారులు మంగళవారం నాలుగు గేట్లను ఎత్తివేసి నీటిని కిందికి విడిచిపెట్టారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని నీటిపారుదల శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. స్థానిక మున్సిపల్, విపత్తు నిర్వహణ సిబ్బంది సిద్ధంగా ఉండాలని సూచించారు. మేఘాద్రిగెడ్డ రిజర్వాయర్ పరిసర ప్రాంతాల్లోని ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తున్నారు. వర్షం తీవ్రత తగ్గేవరకు రిజర్వాయర్ సమీప ప్రాంతాలకు వెళ్లవద్దని అధికారులు విజ్ఞప్తి చేశారు.

విజిలెన్స్ వారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-సీతమ్మధార : అవినీతి రహిత సమాజ నిర్మాణం ప్రతి పౌరుడూ బాధ్యతగా భావించాలని ఏపీఈపీడీసీఎల్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కింజరాపు వెంకట రామకృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు.. ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ (సీవీసీ) మార్గదర్శకాలకు అనుగుణంగా 'విజిలెన్స్.. మన భాగస్వామ్య బాధ్యత' అనే థీమ్‌తో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమగ్రత ప్రతిజ్ఞను ఎలక్ట్రానిక్ విధానంలో స్వీకరించి, ధ్రువీకరణ పత్రం పొందినట్లు తెలిపారు. అవినీతి రహిత సంస్థను నిర్మించడంలో ప్రతి ఉద్యోగి సమష్టి కృషి చేయాలన్నారు.

భక్తుల రక్షణకు ప్రత్యేక పర్యవేక్షణ

ప్రజాశక్తి- వేపగుంట : తుపాన్ నేపథ్యంలో సింహాచలం దేవస్థానంలో భక్తుల రక్షణపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎన్.సుజాత కొండపైన, దిగువన ఉన్న అన్ని విభాగాలను పర్యవేక్షించారు. భద్రతా చర్యలపై అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఘాట్ రోడ్డులో వాహన రాకపోకలపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని, వర్షపు నీరు నిల్వ ఉండే ప్రదేశాలను వెంటనే శుభ్రపరచాలని ఆదేశించారు. చెట్లు విరిగిపడే అవకాశం ఉన్న ప్రదేశాలను గుర్తించి, ప్రమాదకరమైన కొమ్మలు తొలగింపునకు ఆదేశించారు.

తక్షణ చికిత్సతో పక్షవాతం నివారణ

ప్రజాశక్తి - ఆరిలోవ : ముందు జాగ్రత్తలతో బ్రెయిన్ స్ట్రోక్‌ను నిరోధించవచ్చని, తక్షణమే చికిత్స అందిస్తే పక్షవాతం శాశ్వతం కాదని కేర్ ఆసుపత్రి సీనియర్ కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ డాక్టర్ ఎంఎవి.ఆదిత్య తెలిపారు. ప్రపంచ స్ట్రోక్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి నిమిషాన్ని లెక్కల్లోకి తీసుకోండి అనే థీమ్‌తో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు

గాజువాక : పక్షవాతం వస్తే మొదటి 4 నుంచి 5 గంటలే కీలకమని, ఆ సమయంలో వైద్యం అందిస్తే నివారించవచ్చని షీలానగర్‌లోని కిమ్స్ ఐకాన్ ఆసుపత్రి కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ డాక్టర్ సి.హెచ్.విజయ్ తెలిపారు.

విశాలాంధ్ర బుక్ హౌస్ మేనేజర్ మృతి

ప్రజాశక్తి-సీతమ్మధార/విశాఖ కలెక్టరేట్ : విశాలాంధ్ర విశాఖ బుక్ హౌస్ మేనేజర్ పోలవరపు అప్పలరాజు మంగళవారం ఉదయం గుండెపోటుతో ఆకస్మిక మరణం పొందారు. ఉదయం గుండెపోటు రావడంతో బంధువులు, స్నేహితులు హుటాహుటిన కెజిహెచ్‌కు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోలవరపు అప్పారావు, అప్పల నరసమ్మ దంపతులకు ఏకైక పుత్రునిగా 1979 ఏప్రిల్ 20న అప్పలరాజు విశాఖ నగరం వన్ టౌన్ లక్ష్మీ టాకీస్ ప్రాంతంలోని పద్మానగర్‌లో జన్మించారు. అప్పలరాజుకు భార్య కనకరత్నం, కుమారుడు వెంకటేస్‌రాజ్, ఐదుగురు అక్క చెల్లెలు ఉన్నారు. అప్పలరాజు విశాలాంధ్ర దినపత్రిక పేపర్ బోయ్‌గా చేరారు. 1996లో విశాలాంధ్ర బుక్ హౌస్‌లో ప్యాకర్‌గా చేరారు. మేనేజర్‌గా యోగి ఉన్న కాలంలో బుక్ హౌస్ ఉద్యోగిగా చేరి అంచెలంచెలుగా ఎదుగుతూ శ్రీకాకుళం బ్రాంచ్ మేనేజర్‌గా, తర్వాత విశాఖపట్నం మేనేజర్ పనిచేశారు. అరసం, సిపిఐ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనేవారు. అప్పలరాజు పార్థివ దేహానికి సిపిఐ నేతలు ఎర్రజెండాను కప్పి నివాళులర్పించారు.

పలువురి సంతాపం

అప్పలరాజు మృతిపట్ల పలువురు సంతాపం తెలిపారు. విశాలాంధ్ర తరపున విశాఖపట్నం బ్యూరో పి.రామకృష్ణ, ఎడిషన్ మేనేజర్ సనపల నరసింహులు, సర్క్యులేషన్ బాధ్యులు కిరణ్ తదితరులు నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అత్తిలి విమల, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.చంద్రశేఖర్, పలు ప్రజాసంఘాల నాయకులు సంతాపం తెలిపి నివాళులర్పించారు. నగరంలోని రచయితలు డాక్టర్ డివి.సూర్యారావు, అడపా రామకృష్ణ, పతివాడ నాస్తిక్, సిహెచ్ చినసూర్యనారాయణ, డాక్టర్ బండి సత్యనారాయణ, డాక్టర్ మాటూరి శ్రీనివాస్, రాంప్రభు, ప్రజ్ఞానంద్ సంతాపాన్ని తెలియజేశారు. హైదరాబాద్ నుంచి యుపిఎస్‌సి మాజీ సభ్యులు ప్రొఫెసర్ కెఎస్.చలం, గుంటూరు నుంచి అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్, అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ, రాష్ట్ర అధ్యక్షులు రాచపాళెం చంద్రశేఖర్, విశాఖశాఖ ఉపాధ్యక్షుడు ఎస్.హనుమంతరావు, ప్రధానకార్యదర్శి ఉప్పల అప్పలరాజు తదితరులు తమ ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

పావనమూర్తి అంత్యక్రియలు

ప్రజాశక్తి-సీతమ్మధార : ప్రముఖ అంబేద్కర్ వాది, బౌద్ధ దమ్మ అనుసరణీయుడు చింతకాయల పావనమూర్తి (93) అంత్యక్రియలు మంగళవారం బౌద్ధ సంప్రదాయం ప్రకారం నగరంలోని సీతమ్మధార అంబేద్కర్‌నగర్‌లో నిర్వహించారు. ఆయన పార్థివ దేహానికి ఉండ్రాజవరం బౌద్ధ దమ్మ పీఠం వ్యవస్థాపకులు అనాలయోభాంతేజీ, కళింగ బౌద్ధ మహాసభ (ఒడిశా) వ్యవస్థాపకులు మిత్యానంద భాంతేజీ బౌద్ధ పతాకాన్ని కప్పి నివాళులర్పించారు. బుధవందనం చేసి త్రిచరణ పంచశీలను ఉచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పావనమూర్తి జీవితకాలమంతా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, గౌతమ బుద్ధుడు చూపిన మార్గంలో పయనించారని కొనియాడారు. అనంతరం కెఆర్ఎం.కాలనీ శ్మశాన వాటికలో అంతిమ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబూరావు, పావనమూర్తి కుమార్తె ప్రొఫెసర్ సి.ప్రజ్ఞ, కుమారులు భీమ్ జీ, రాంజీ, అంబేద్కర్, దళిత, బహుజన, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

శంకర్ ఫౌండేషన్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- వేపగుంట : శంకర్ ఫౌండేషన్ కంటి హాస్పిటల్ అండ్ ఇనిస్టిట్యూట్‌లోని అలైడ్ అండ్ హెల్త్‌కేర్ డిప్లమో కళాశాల నుండి 30 మంది విద్యార్థులు (2023-25 బ్యాచ్) మొదట తరగతిలో ఉత్తీర్ణులయ్యారని డిజిఎం కె.బంగార్రాజు తెలిపారు. ఈ విద్యార్థులందరికీ శంకర్ ఫౌండేషన్‌లోనూ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా ఆసుపత్రులలో ఉద్యోగాలు లభించాయని కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి.కృష్ణప్రసాద్ తెలిపారు. విద్యార్థులకు శంకర్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ఆత్మకూరి కృష్ణకుమార్, జనరల్ మేనేజర్ కె.రాధాకృష్ణన్, కాలేజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి.కృష్ణప్రసాద్ అభినందనలు తెలిపారు.

అలైడ్ అండ్ హెల్త్‌కేర్ డిగ్రీ, డిప్లమో కోర్సులపై 12వ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల కోసం ఉచిత అవగాహన కార్యక్రమాన్ని కళాశాలలో నిర్వహిస్తున్నట్లు బంగార్రాజు తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు సోమవారం నుండి శనివారం వరకు ఉదయం 9:30 నుండి సాయంత్రం 4:30 గంటల మధ్య కళాశాలను సందర్శించి వివరాలు పొందవచ్చని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9963582130, 9121005933 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

నీట మునిగిన రహదారులు

- పలుచోట్ల నిలిచిన రాకపోకలు
- విరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు
- కూలిన ప్రహరీలు, కుంగిన రోడ్లు

మల్కాపురం ప్రధాన రహదారిలో చేరిన నీటిలో ప్రయాణిస్తున్న వాహనదారులు

ప్రజాశక్తి- యంత్రాంగం

మొంథా తుపాను కారణంగా కురుస్తున్న వర్షాలతో విశాఖ నగరం జలమయమైంది. పలుచోట్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. ప్రహరీలు కూలిపోయాయి. రోడ్లు కుంగిపోయాయి.

కొమ్మాది: జివిఎంసి 5వ వార్డు పరిధి జెఎన్ఎన్‌యుఆర్ఎం, పిపి-2 కాలనీలు జలమయమయ్యాయి. రాకపోకలకు అంతరాయం కలిగింది. పిపి- 2 కాలనీ పరిస్థితులను కార్పొరేటర్ మొల్లి హేమలత పరిశీలించి అధికారులకు విన్నవించారు.

పాత పరదేశిపాలెంలో ఉన్న గెడ్డ వద్ద వరద నీరు పోటెత్తింది. గెడ్డపై సరైన వంతెన లేకపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఈ గెడ్డ పొంగితే వైఎస్ఆర్ కాలనీ ప్రజలకు ఇబ్బందులు తప్పడంలేదు.

సీతమ్మధార : జివిఎంసి 48వ వార్డు పరిధి న్యూ శ్రీనివాసనగర్, కొండవాలు ప్రాంతంలో భారీ చెట్టు విరిగి ఇంటి మీద పడిపోయింది. వైసిపి జిల్లా అధ్యక్షుడు కెకె.రాజు, నాయకులు మొల్లి అప్పారావు, కటుమూరి సతీష్ తదితరులు పర్యటించారు. గురుద్వారా సమీపంలోని దీపక్ పంజాబ్ దాబా వద్ద పెద్ద చెట్టు పడిపోవడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. అధికారులు చెట్టును తొలగించారు.

పెందుర్తి : పెందుర్తి అప్పలనరసయ్య కాలనీలో చర్చి వద్ద ప్రహరీ పాక్షికంగా దెబ్బతింది. శ్రీకృష్ణుడు గుడి వెనుక ప్రహరీ బీటలు వారింది.

ఆరిలోవ : జివిఎంసి 12వ వార్డు పరిధి ఆరిలోవ కొండవాలు ప్రాంతమైన బిసి కాలనీలో రహదారి ఒక్కసారిగా కిందికి జారిపడింది. దీంతో కొండ మీద నివసిస్తున్న కుటుంబాలు రాకపోకలు సాగించేందుకు వీలుపడలేదు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, జివియంసి అధికారులు పరిశీలించారు. వెంటనే రాకపోకలు సాగించేందుకు తాత్కాలికంగా ఇసుక బస్తాలతో రహదారి నిర్మించాలని ఆదేశించారు.

నేలకొరిగిన చెట్లు..

బిఆర్‌టిఎస్ రహదారి ముడసర్లోవ, కృష్ణాపురం రహదారుల్లో సోమవారం రాత్రి భారీ చెట్లు నెలకొరిగింది. ముడసర్లోవ రిజర్వాయర్ సమీపం సర్వీసు రహదారిలో ఒక చెట్టు గోడపై పడడంతో ప్రహరీ ధ్వంసమైంది.

గాజువాక : పాత గాజు సర్వీస్ రోడ్డు మొత్తం నీటితో నిండిపోయింది. శీలా నగర రహదారులన్నీ జలమయమయ్యాయి. అపార్ట్‌మెంట్ నిర్మాణ వ్యర్థాలను కాలువలో వేయడంతో నీరు ప్రవహించక ఇళ్లల్లోకి చేరింది. స్థానిక ఐద్వా నాయకులు వై.సత్యవతి, జి.మణి జోనల్ కమిషనర్ శేషాద్రికి ఫోన్ చేసి సమస్యను వివరించారు. జివిఎంసి సిబ్బంది వచ్చిన కాలువలు శుభ్రం చేయడంతో నీరు ప్రవహించింది.

శ్రీనగర్, సుందరయ్య కాలనీలో రిటైనింగ్ వాల్ వర్షానికి కూలింది. నడుపూరు, చిన గంట్యాడలో విద్యుత్ స్తంభాలు పడిపోయాయి. అధికారులు వెంటనే పునరుద్ధరించారు. రోడ్లపై చెట్లు విరిగి పడ్డాయి. వాటిని ఎన్‌డిఆర్ఎఫ్ సిబ్బంది తొలగించారు. ఆఫీసర్స్‌కాలనీ, దశమకొండ, జగ్గు సెంటర్‌లో రోడ్లపై నీరు నదిలా ప్రవహించింది.

గోపాలపట్నం : జివిఎంసి 89వ వార్డు శివారు భగత్‌సింగ్‌నగర్, ఎల్లపువానిపాలెం, నరవ వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా నీట మునిగాయి. కొన్ని ఇళ్లల్లోకి నీరు చేరగా అప్రమత్తమైన ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లారు. మేహాద్రి గడ్డ రిజర్వాయర్ గేట్లను తెరచి కిందకు నీరు విడుదల చేయడంతో మరింత వరద ఉధృతి పెరిగింది. దీంతో అధికారులు సహాయక చర్యలు ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా 89వ వార్డు కార్పొరేటర్ దాడి వెంకట రమేష్ కొత్తపాలెం శివారు ప్రభుత్వ పాఠశాలలో నిర్వాసితులకు పునరావాసం కల్పించారు. జివిఎంసి 92వ వార్డు జనతా కాలనీ వీధులు జలమయమయ్యాయి. కొన్ని ఇళ్లలోకి వరద నీరు ప్రవేశించింది. జోనల్ కమిషనర్ శంకర్రావు, టిడిపి వార్డు అధ్యక్షుడు కంప్ర ఆనంద్, జనసేన నాయకులు కాలనీలో పర్యటించారు. నరవ ప్రధాన రహదారి ఇరువైపులా ఇళ్లు పూర్తిగా నీట మునిగాయి. నరవ- గోపాల్పట్నం మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.

గాజువాకలో రహదారి...

ములగాడ : జివిఎంసి 40వ వార్డు పరిధి సింధియా న్యూ కాలనీ గాంధీగ్రామ్ వద్ద వంతెన కింద చెత్త నిండిపోవడంతో వర్షపునీరు రోడ్డుమీద ప్రవహించింది. దీంతో ఎకెసి రాజీవ్ కాలనీ అంతా ముంపునకు గురైంది. ఆ రహదారిలో విద్యుత్ స్తంభం విరిగి పడింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గణబాబు ఆ ప్రాంతానికి చేరుకొని సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చి పనులను వేగవంతం చేయించారు. జివిఎంసి కమిషనర్ కేతన్‌గార్గ్ సిఐ గొలగని అప్పారావు ఎకెసి రాజీవ్ కాలనీలో పర్యటించారు. 61వ వార్డు పరిధి మల్కాపురం మరిడమాంబ కల్యాణమండపం వద్ద రహదారి జలమయమైంది. 60వ వార్డు పరిధి ఇంద్ర కాలనీలో చెట్లు విరిగిపోవడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగింది.

ఆనందపురం : మండలంలోని పొడుగుపాలెం, గొట్టిపల్లి, బీపీవీ కల్లాలు, చందక గ్రామాల్లో వరి పంటలు నీటమునిగిపోయాయి. తర్లువాడ, వెంకటాపురం, కుసులవాడ, ముకుందపురం, పేకేరు, సిర్లపాలెం, బంటుపల్లి, వారికళ్ల, వెల్లంకి, బొడ్డపాలెం, బోయిపాలెం, పెద్దపాలెం, మచ్చవానిపాలెం గ్రామాల్లో వంగ, అరటి, బెండ, మిరప, దొండ, కాకర, బీర, ఆకుకూరలు, కనకాంబరం, బంతి, సన్నజాజులు, మందార, గులాబి వంటి పూల తోటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఆనందపురం, గొట్టిపల్లి, చందక గ్రామాల విఆర్‌ఓలు కె.అప్పారావు, జి.అనూష, వరలక్ష్మి పరిశీలించారు.

వెల్లంకి జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు మొత్తం నీటితో మునిగిపోయింది. వాహనదారులు, కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విశాఖపట్నం పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, డిసిపి శ్రీనివాసరావు పరిశీలించి, హైవే అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

భీమునిపట్నం : జివిఎంసి 4వ వార్డు పరిధి గోవుపేట వద్ద 6 వృక్షాలు, రెండు విద్యుత్ స్తంభాలు, కాపులుప్పాడ వద్ద మరో రెండు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. జివిఎంసి మూడో వార్డు పరిధి క్రికెట్ మినీ స్టేడియం ఎదురుగా వర్షపు నీరు పొంగిపొర్లుతోంది. దీంతో భీమిలి - తగరపువలస మధ్య వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది.

పునరావాస కేంద్రాల ఏర్పాటు

ఆరిలోవ : కొండవాలు, లోతట్టు ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని ఆరిలోవలో ఆరు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిలో తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెదగదిలి జివిఎంసి పాఠశాల, కృష్ణాపురంలో గురుకుల పాఠశాల, సంజయ్ గాంధీ కాలనీ, సంతపాలెం జివిఎంసి కల్యాణ మండపం, విమ్స్ ఆసుపత్రి సమీపంలో గల సామాజిక భవనాల్లో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. మంగళవారం రాత్రి కొండవాలు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు అధికారులు, రాజకీయ నాయకులు ప్రయత్నిస్తున్నారు.

తగరపువలస : భీమునిపట్నం మండలం సింగన్నబంధ పంచాయతీలో నరసయ్య చెరువును ఆనుకొని అక్కరమాని కల్లాలలో ఉన్న ఐదు కుటుంబాలను కృష్ణంరాజుపేట ఎంపియుపి స్కూల్లో ఏర్పాటుచేసిన పునరావాసకేంద్రానికి తరలించారు. సర్పంచ్ గాడు వెంకటనారాయణ, జి.అప్పలనాయుడు, విఆర్ఓ శ్యామ్, పంచాయతీ సెక్రటరీ నల్లిని మజ్జివలస విఆర్ఓ మధుసూదనరావు, బోని గణేష్ కేబుల్ వెంకట్రావు సహాయకచర్యల్లో పాల్గొన్నారు.

భీమునిపట్నం : జివిఎంసి 3, 4 వార్డుల పరిధి తోట వీధి, ఎగువ పేట, బోయి వీధి, పెద మంగమారిపేట, చేపలుప్పాడ గ్రామాల్లో స్థానిక ఆర్‌డిఓ సంగీత్ మాధుర్, తహశీల్దార్ పైలా రామారావు పర్యటించారు. పునరావాస కేంద్రాలను పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. టిడిపి నాయకులు గంటా నూకరాజు, సంజీవ్, కొక్కిరి అప్పన్న పాల్గొన్నారు.

జివిఎంసి 5వ వార్డులో నీట మునిగిన కాలనీలు

నిత్యావసర సరుకులు, ఆహారం పంపిణీ

ప్రజాశక్తి - యంత్రాంగం

ఆనందపురం : ఆనందపురం మండలం తర్లువాడ పంచాయతీ పేకేరు, సిర్లపాలెం గ్రామాల్లో భీమిలి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు పర్యటించారు. కుసులవాడ గెడ్డ గండిపడిన ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం వర్షాల కారణంగా నష్టపోయిన, ఎలాంటి ఆధారం లేని పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ పర్యటనలో బంక సత్యం, పాండ్రంగి శ్రీను, శినగం దాము పాల్గొన్నారు.

గాజువాక : తుపాను కారణంగా జివిఎంసి 71వ వార్డు పరిధి శ్రీనగర్, శ్రీరామ్‌నగర్, ఉప్పరకాలనీ, సుందరయ్య కాలనీ, రెల్లి కాలనీ, దుర్గా నగర్ తదితర ప్రాంతాల్లో ఇబ్బందుల్లో ఉన్న 400 మందికి టిడిపి నాయకుడు పప్పు రాజారావు భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నక్కా రాజారావు, ఎమ్.బాబూరావు, కె.చంద్రరావు పాల్గొన్నారు.

రోజంతా వర్షం

- స్తంభించిన జనజీవనం
- పొంగి ప్రవహిస్తున్న వాగులు
- నీట మునిగిన పంట పొలాలు
- పలు చోట్ల కూలిన చెట్లు
- ఇళ్లలోకి వర్షపు నీరు
- ఆవు, గేదె పెయ్యి మృతి

అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ లోపలకు చేరిన వర్షపు నీరు

నీట మునిగిన చెరుకు పంట

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : ముంథా తుపాన్ ప్రభావంతో మండలంలో మంగళవారం ఉదయం నుండి వర్షం కురుస్తూనే ఉంది. దీంతో జనజీవనం స్తంభించింది. రైతులు ఇళ్లకే పరిమితమయ్యారు. భారీ వర్షాలతో పొలాల్లో భారీగా నీరు చేరింది. మండలంలోని చెరువులో నీరు ప్రవాహంపై మండలాధికారులు అప్రమత్తమయ్యారు. గ్రామాల వారీగా సిబ్బందిని నియమించి చెరువులో నీటి నిలువలపై వివరాలు తెలుసుకున్నారు. మండలంలోని గున్నెంపూడి నీలగిరి బంద చెరువును మండల తహసీల్దార్ ఎం.లక్ష్మి ఎంపీడీఓ శివప్రసాద్, మండల ప్రత్యేక అధికారి గోపాల్ రాజ్, ఏఇ పైడితల్లిబాబు, ప్రకాష్ పరిశీలించారు.

కశింకోట : మండలంలో మంగళవారం ఎడతెరిపి లేని వర్షం కురిసింది. దీంతో నర్సాపురం డ్యామ్, రంగుబోలు గెడ్డ రిజర్వాయర్, చెరకాము డ్యామ్‌ల్లో భారీగా నీరు చేరంది. శారదా నది, మామిడివాక గెడ్డ, అచ్చర్ల పంది గెడ్డ, ఇతర గెడ్డలు పొంగి ప్రవహిస్తున్నాయి. అధికారులు శారదానది పక్కన ఉన్న జోగారావుపేట, పేరెంటాలపాలెం, వై.తుని లోతట్టు ప్రాంతాల్లో ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. సురక్ష ప్రాంతంలో వారికి ఏర్పాట్లు చేశారు.

నర్సాపురం డ్యామ్ నుండి విడుదల అవుతున్న నీరు

కె.కోటపాడు : మండలంలోని అన్ని గ్రామాలలో మంగళవారం ఉదయం నుంచి వర్షం కురుస్తూనే ఉంది. మధ్య మధ్యలో కొద్దిగా గ్యాప్ ఇస్తూ పెద్ద పెద్ద జల్లులు పడుతున్నాయి. ఇప్పటికే శారదా నది చట్టగెడ్డ, నాలికాలువ ఉద్రిక్తంగా ప్రవహిస్తున్నాయి. వరి పొలాలు నీట మునిగాయి. చౌడువాడ, పైడంపేట, రొంగలి నాయుడుపాలెం, మేడిచర్ల, ఎ.భీమవరం తదితర గ్రామాల్లో పండిన వరి పంట నేలకొరిగింది. మరో వైపు పశుగ్రాసం కొరత రైతులను వెంటాడుతోంది.

సబ్బవరం : మండలంలోని సబ్బవరం నుంచి గుల్లేపల్లి వెళ్లే దారిలో ఆదిరెడ్డి పాలెం వద్ద ఉన్న వంతెన ఓవర్ ఫ్లో అవుతున్న కారణంగా రోడ్డును మూసివేశారు. ఈ మార్గంలో రాకపోకలు చేయొద్దని తహశీల్దారు బి.చిన్నికృష్ణ సూచించారు. పోలీసులు హెచ్చరిక బోర్డులు పెట్టారు. అలాగే మండలంలోని ఆరిపాక రోడ్డు నుండి టెక్కలిపాలెం, రాయపుర అగ్రహారం గ్రామాలకు వెళ్లే రోడ్డులో నీటి ప్రవాహం ఉధృతంగా రోడ్డు వంతెనపై నుండి ప్రవహించడంతో రాకపోకలు నిలిపివేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిఐ జి.రామచంద్రరావు పాల్గొన్నారు

దేవరాపల్లి : మండలంలోని చింతలపూడి వద్ద ఏజెన్సీ నుంచి వచ్చే గెడ్డ ఉధృతంగా ప్రవహిస్తూ, వరద నీరు బ్రిడ్జికి తాకుతోంది. తామరబ్బ నుంచి సమ్మెద, చింతలపూడి గ్రామాలకు వెళ్లాలంటే ఈ బ్రిడ్జ్ దాటి వెళ్లాల్సిందే. ఎగువ ప్రాంతంలో వర్షం ఎక్కువగా కురుస్తుండడంతో మరింత వరద నీరు వచ్చే ఆస్కారం ఉన్నందున అధికారులు చర్యలు చేపట్టారు.

జాతీయ రహదారిపై కూలిన చెట్టును తొలగిస్తున్న పోలీసులు

ఎస్.రాయవరం : మండలంలో తుఫాను ప్రభావంతో అధిక గాలులు వీయడంతో రాయవరం, ఉప్పరపల్లి, పోలవరం, గోకులపాడు, ఎన్‌హెచ్ 5 జాతీయ రహదారిపై చెట్లు కూలిపోయాయి. విషయం తెలుసుకున్న ఎస్ రాయవరం ఎస్ఐ విభూషణరావు తమ సిబ్బందితో వచ్చి చెట్టును తొలిగించి రాకపోకలకు అంతరాయం లేకుండా చూశారు. రాయవరంలో చెట్టు కూలడంతో కొన్ని గంటల పాటు విద్యుత్ అంతరాయం కలిగింది. వెంటనే స్పందించిన అధికారులు చెట్లును తొలగించి విద్యుత్తును పునరుద్ధరణ చేశారు.

చోడవరం : వర్షం కారణంగా చోడవరం పట్టణంలో పలు ప్రాంతాల్లో ముంపునకు గురయ్యాయి. బాలాజీ నగర్, లక్ష్మీపురం చెరువు కింద పొలాలు నీటి మునిగాయి.

నక్కపల్లి : మండలంలో ఉపమాక పంచాయతీ శివారు మనబాలవానిపాలెంలో తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షానికి మంగళవారం పలువురు ఇళ్లల్లోకి వర్షపు నీరు వచ్చి చేరింది. రోడ్డు గుండా వర్షపు నీరు ప్రవహించి ఇళ్లల్లోకి వచ్చి చేరడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నక్కపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి, జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పాము గణేష్, వీఆర్వో కామరాజు, పంచాయతీ కార్యదర్శి జయప్రకాష్ హుటాహుటిన గ్రామానికి చేరుకుని, వర్షపు నీరు తొలగింపు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

మాడుగుల : తుపాన్ కారణంగా మాడుగుల కేంద్రంతో పాటు మండలంలో పలుచోట్ల మంగళవారం గాలులతో పాటు వర్షం కురిసింది. తెల్లవారి ఆరు గంటల నుండి తేలికపాటి వర్షం కురడంతో పాటు గాలులు వీచాయి. అనంతరం ఎడతెరిపిస్తూ వర్షం కురిసింది. మధ్యాహ్నం ఒంటి గంటన్నర నుంచి భారీ ఈదురు గాలులతో పాటు వర్షం పడింది. తుఫాన్‌తో ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు.

దేవరాపల్లి మండలలో నేలకొరిగిన వరి చేను

మండలంలోని ఎం. కోడూరు నుంచి ఒకే శ్రీరాంపురం వెళ్లే దారిలో పెద్ద చెరువు దగ్గర తుఫాన్ కారణంగా కల్వర్టు దెబ్బతింది. టీడీపీ నాయకులు గుమ్మాల గోవింద అధికారుల దృష్టికి తీసుకొని రావడంతో వెంటనే స్పందించారు. మండల స్పెషల్ ఆఫీషర్ బి.శివప్రసాద్, తహశీల్దారు రమాదేవి, ఎంపీడీవో కొంకి అప్పారావు పరిశీలించారు. కల్వర్టు మరమ్మత్తులు చేసే విధంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ భావన మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

పొంగలిపాక గ్రామంలో తుఫాన్‌తో గొర్రిగెడ్డ, రాచకట్టు నుంచి వస్తున్న నీరుతో పడాల చెరువు మధుము వద్ద గండిపడింది. జేసీబీతో గట్టుని ప్రతిష్ఠం చేశారు. కింతలి గ్రామంలో పెద్దగెడ్డలో దిగి ఎం.వరహలదొర కు చెందిర ఆవు మృతి చెందింది.

వర్షానికి పెయ్య మృతి

నక్కపల్లి : మండలంలో రాజయ్యపేట గ్రామానికి చెందిన మత్స్యకారుడు మైలపల్లి బైరాగి రాజుకు చెందిన గేదె పెయ్య మంగళవారం కురిసిన వర్షానికి మృతి చెందినట్లు బైరాగిరాజు తెలిపాడు. ఇటీవలా పిడుగుపాటుకు రెండు గేదులు కూడా మృతి చెందాయని ఆవేదన వ్యక్తం చేశాడు.

కైలాసపట్నం వద్ద రోడ్డుపై కూలిన భారీ వృక్షం

చనిపోయిన ఆవును పరిశీలిస్తున్న అధికారులు, స్థానికులు

తంగేడులో పైకప్పు కూలిన పెంకుటిల్లు

కూలిన ఇళ్లు

ప్రజాశక్తి-కోటవురట్ల : తుఫాను ప్రభావంతో కురిసిన వర్షాలకు మండలంలో రామన్నపాలెం గ్రామంలో పైల రమణమ్మ పెంకుటిల్లు, తంగేడు గ్రామంలో బత్తిన వరహాలమ్మ పెంకుటిల్లు కూలిపోయాయి. బాధిత కుటుంబాలకు అధికారులు నిత్యవసర వస్తువులు అందజేశారు. బాధితులకు పునరావాసం కల్పించినట్లు తెలిపారు. కైలాసపట్నం గ్రామంలో ప్రధాన రహదారిపై భారీ చెట్టు నేలకూలింది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం కూలిన చెట్లను జెసిపి సహాయంతో తొలగించారు. కురిసిన వర్షాలకు వరహానది ఉధృతంగా ప్రవహిస్తోంది. పలుచోట్ల రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు తుపాన్ కారణంగా మంగళవారం మధ్యాహ్నం విద్యుత్ అంతరాయం ఏర్పడింది. వర్షాలకు గాలులు తోడు కావడంతో విద్యుత్ వైర్లపై పలు ప్రాంతాలలో చెట్లు పడడంతో విద్యుత్ సిబ్బంది వాటిని తొలగించే ప్రయత్నం చేస్తున్నారు.

నక్కపల్లి : నక్కపల్లిలోని కొత్తపేటలో వర్షానికి ఇల్లు కూలిపోయింది. తుఫాన్ ప్రభావంతో గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి గోడ తడిచిపోయి ఇల్లు కూలిపోయింది. తహసిల్దారు నరసింహమూర్తి, పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, ఎస్ఐ సన్నిబాబు తదితరులు వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. ఉపమాకలో కాండ్రకోట రమణమ్మకు చెందిన ఇల్లు కూడా కూలిపోయినట్లు ఆమె తెలిపింది. గుల్లిపాడు వెళ్లే మార్గంలో చెట్లు పడిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

కొత్తకోట : తుఫాన్ కారణంగా రావికమతం మండలంలోని పలు గ్రామాల ప్రజలు అవస్థలు పడుతున్నారు. ధర్మవరంలో పల్లా బ్రమ్మలింగస్వామి రేకుల ఇంటిపై చెట్టు పడటంతో పై కప్పు ధ్వంసం కాగా అప్పికొండ దేముడమ్మ పూరిల్లు ఈదురు గాలులకు ఎగిరి పోయింది. ఈగల దేముడమ్మ ఇంటి ప్రహరీ గోడ కూలిపోయింది.టి.అర్జా పురం లో వేములపూడి అక్కమ్మ ఇంటి పై చెట్టు పడటంతో రెవిన్యూ అధికారులు స్పందించి తొలగించారు. చీమలపాడు శివారు జీలుగులోవ గ్రామానికీ చెందిన సుమారు 26 మంది గిరిజనులను కొత్తకోట ఎస్సై శ్రీనివాస్, ఇతర రెవెన్యూ అధికారులు చీమలపాడు పునరావాస కేంద్రానికి తరలించారు. వమ్మవరం పూరింట్లో నివాసం ఉంటున్న రెండు కుటుంబాలను గ్రామంలో పునరావాస కేంద్రానికి తరలించారు. పూరిట్లో నివాసం ఉంటున్న 217 కుటుంబాలతో పాటు రేకుల షెడ్డు లలో నివాసం ఉంటున్న మరో 281 కుటుంబాలను పునరావాస కేంద్రానికి తరలించామని రావికమతం తహసీల్దార్ అంబేద్కర్ తెలిపారు.

నక్కపల్లిలో కూలిన ఇల్లు

రైవాడ జలాశయం నుండి నీరు విడుదల

దేవరపల్లి : రైవాడ జలాశయం నుంచి శారదా నదిలోకి మూడు గేట్ల ద్వారా 2700 క్యూసెక్కుల నీటిని మంగళవారం సాయంత్రం విడుదల చేసినట్లు డిఇ సత్యంనాయుడు తెలిపారు. ప్రస్తుతం రైవాడ జలాశయం నీటి మట్టం 112.30 మీటర్లకు చేరుకుందని, గరిష్ట నీటి మట్టం 114.00మీటర్లు కాగా, ప్రస్తుతం జలాశయంలోకి వస్తున్న వరద నీరు (ఇన్ఫ్లో) సుమారు 3000 క్యూసెక్కులు గా వుందని పేర్కొన్నారు. మొంథా తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో జలాశయం స్పిల్వే ద్వారా మూడు గేట్లు తెరచి 2700 క్యూసెక్కులు నీటిని జలాశయం నుండి శారదా నదిలోకి వరద నీరు విడిచిపెట్టడం జరుగుతుందని, నదీ పరివాహక ప్రాంతం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఆయన వెంట జలాశయ చైర్మన్ పోతల పాత్రినాయుడు, ఏఈలు ఉన్నారు.

జాతీయ రహదారిపై వాహనాల నిలుపుదల

ప్రజాశక్తి-కశింకోట : మొంథా తుఫాను కారణంగా పైఅధికారుల ఉత్తర్వుల మేరకు కసింకోట సిఐ ఎ.స్వామి నాయుడు తమ సిబ్బందితో జాతీయ రహదారిపై వాహనాలను మంగళవారం రాత్రి నిలుపుదల చేశారు. అనకాపల్లి నుండి రాజమండ్రి వైపు వెళ్తున్న వాహనాలను ఎన్జీ పాలెం గ్రామం వద్ద ఆపారు. తుపాన్ తీరం దాటే సమయంలో భారీ వర్షాలు కారణంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా ఆపడం జరుగుతుందని సిఐ తెలిపారు.

వాహనాలను నిలుపుదల చేసిన పోలీసులు

ఎప్పటికప్పుడు విద్యుత్ సరఫరా పునరుద్ధరణ

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : ఎటువంటి అత్యవసర పరిస్థితులైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని ఏపీఈపీడీసీఎల్ వడ్డాది ఏఈ రాజు తెలిపారు. తమ సిబ్బంది గ్రామాల్లో 24 గంటలు అందుబాటులో ఉంటారని, తుఫాను కారణంగా దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను, లైన్లను, విద్యుత్ సరఫరాను ఎప్పటికప్పుడు పునరుద్ధరిస్తున్నామని చెప్పారు. మండలంలోని చిన్న భీమవరం, బుచ్చయ్యపేట, చిట్టియ్యపాలెం, గున్నెంపూడి, చిన అప్పన్నపాలెం, చిన మదిన గ్రామాల్లో నేలకొరిగిన విద్యుత్ స్తంభాలను ట్రాన్స్‌ఫార్మర్లను పునరుద్ధరించినట్లు తెలిపారు.

తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఎస్‌పి పర్యటన

ప్రజాశక్తి-అనకాపల్లి : మొంథా తుపాన్ ప్రభావిత ప్రాంతాలను ఎస్పీ తుహిన్ సిన్హా మంగళవారం స్వయంగా సందర్శించి, పునరావాసం సహాయక చర్యలను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. అనకాపల్లి మండలం వెంకుపాలెం శారదా బ్రిడ్జ్, వెంకుపాలెం, కుంచంగి గ్రామాల పరిసర ప్రాంతాలను సందర్శించి తుఫాన్ ప్రభావాన్ని పరిశీలించారు. స్థానిక గ్రామస్తులతో మాట్లాడారు. అనంతరం అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ సందర్శించి అధికారులతో సమీక్ష నిర్వహించారు.

రాకపోకలపై ఆంక్షలు

మొంథా తుఫాన్ ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజల భద్రత దృష్ట్యా మంగళవారం రాత్రి 7 నుండి జాతీయ రహదారి -16పై అన్ని రకాల వాహన రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. ఈ ఆంక్షలు తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు కొనసాగుతాయని పేర్కొన్నారు. వాహనదారులు సురక్షిత ప్రాంతాల్లో తమ వాహనాలు నిలుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ బాల సూర్యారావు, రూరల్ సిఐ జి.అశోక్ కుమార్, ట్రాఫిక్ సిఐ వెంకట్ నారాయణ, టౌన్ సిఐ ప్రేమ్ కుమార్, రూరల్ ఎస్సై జి.రవికుమార్ పాల్గొన్నారు.

అలాగే అనకాపల్లి పట్టణంలోని ఆర్‌డిఓ ఆఫీస్, గుండాల వద్ద ఉన్న ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బందిని కలిసి పలు సూచనలు చేశారు. ఎక్కడైనా అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే స్పందించి, ప్రాణ, ఆస్తి రక్షణ చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

శారద నది బ్రిడ్జిపై నుండి పరిశీలిస్తున్న ఎస్‌పి తుహిన్ సిన్హా

రైతులతో మాట్లాడుతున్న అధికారులు

రైతులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : మొంథా తుపాను నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు రైతులకు సూచించారు. ఈ మేరకు మంగళవారం రాంబిల్లి మండలం దిమిలి, కట్టుబోలు తెరువుపల్లి, అనకాపల్లి మండలంలో కుంచంగి, వెంకుపాలెం, తుమ్మపాల, శంకరం, అనకాపల్లి అర్బన్ గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పరిశోధన సహసంచాలకులు డాక్టర్ ముకుందరావు, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు మాట్లాడుతూ జిల్లాలో ఇంత వరకు 84 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని, ఒకటి రెండు చోట్ల లోతట్టు ప్రాంతాల్లో మినహా వరి పంటకు నష్టం లేదని తెలిపారు. ఈ సందర్భంగా దిమిలి, కట్టుబోలు గ్రామాల్లో శారదా నది గట్టు తెగిపోకుండా ఇసుక బస్తాలతో గట్టిపరిచే పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ సుబ్రహ్మణ్యం, వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఉమామహేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారులు పి.రంగాచారి, సుమంత పాల్గొన్నారు.

అనకాపల్లి రూరల్ : తుపాన్ నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యవసాయ అధికారి పి.మోహన్‌రావు సూచించారు. పంట పొలాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. పంట చుట్టూ నీరు ఆగకుండా సన్నని కాలువలు తవ్వాలన్నారు.

కె.కోటపాడు : తుపాను కారణంగా రైతులందరూ అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ సూచించారు. మండలంలోని సింగన్నదొరపాలెం, పోడుగు పాలెం గ్రామాల్లో పంట పొలాలను ఆయన పరిశీలించారు. వరి పంట వివిధ దశలలో ఉన్నందున ఒకవేళ పంట పూర్తిగా నీటిలో మినిగిపోతే వెంటనే రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో విఏఏ హరీష్ అప్పారావు పాల్గొన్నారు.

పాడి రైతులకు సూచనలు

అనకాపల్లి : మొంథా తుపాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో పాడి రైతులు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా పశుసంవర్ధక శాఖ అధికారులు సూచిస్తున్నారు. ఈదురు గాలులు వీస్తాయని, పిడుగులు పడే అవకాశం ఉందని హెచ్చరిక నేపథ్యంలో రైతు పశువులను ఆరుబయట చెట్ల కింద గాని, విద్యుత్తు స్తంభాలకు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లకు దగ్గరలోగాని కట్టరాదని సూచించారు. పశువులను వాగుల్లోకి, పచ్చిక మేపుకు వదలరాదని కోరారు.

రక్షణ చర్యలు

ప్రజాశక్తి-అనకాపల్లి : మొంథా తుపాను నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ వెల్లడించారు. లోతట్టు, కోస్తా తీర ప్రాంతాలలో 136 గ్రామాలలో నివసిస్తున్న 3211 మందిని గుర్తించి 108 పునరావాస కేంద్రాలకు తరలించి వారికి భోజన సదుపాయాలు కల్పించామని చెప్పారు. ముందస్తు చర్యల్లో భాగంగా 381 మెట్రిక్ టన్నుల బియ్యం జిల్లాలో గల 5,35,492 రేషన్ కార్డుదారులకు ఉచిత పంపిణీ చేశామని తెలిపారు. జిల్లా, డివిజన్ స్థాయిలలో 24/7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం 8924222888, 8924226599, 8924225999, అనకాపల్లి ఆర్‌డిఒ కార్యాలయం 08924-223316, నర్సీపట్నం ఆర్‌డిఒ కార్యాలయం 08932-224420 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

తుపాన్‌పై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-అనకాపల్లి : మొంథా తుపానుపై సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం ప్రచారం చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా హెచ్చరించారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌లు, వాట్సాప్ గ్రూపుల్లో తప్పుడు సమాచారం, రూమర్లు లేదా భయాందోళన కలిగించే పోస్టులు పంచరాదని హితవుపలికారు. అటువంటి తప్పుడు సమాచారాన్ని పోస్ట్ చేసిన లేదా ఫార్వర్డ్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు కేవలం ప్రభుత్వం, వాతావరణ శాఖ, జిల్లా పోలీసు అధికారుల అధికారిక ప్రకటనలను మాత్రమే నమ్మాలని, రూమర్లను వ్యాప్తి చేయకుండా సహకరించాలని ఎస్పీ కోరారు.

తుపాన్ పరిస్థితిపై కలెక్టర్, జెసి సమీక్ష

సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్, జెసి జాహ్నవి

ప్రజాశక్తి-అనకాపల్లి : మొంథా తుఫాన్ ప్రభావం నేపథ్యంలో అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా వర్షాలు, గాలులు కొనసాగుతున్న సందర్భంలో తుఫాన్ పరిస్థితిని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి మంగళవారం జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి సమీక్షించారు. జిల్లాలోని తీరప్రాంత, లోతట్టు ప్రాంతాల పరిస్థితి, ముంపు ప్రభావిత గ్రామాలు, తుఫాన్ పునరావాస కేంద్రాల ఏర్పాట్లు, రవాణా, విద్యుత్, తాగునీరు, ఆరోగ్య సదుపాయాలపై అధికారులు సమగ్రంగా సమాచారం అందించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ మండల స్థాయిలో నియమిత ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని, ప్రతి పునరావాస కేంద్రంలో తగిన ఆహారం, తాగునీరు, వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉంచాలని సూచించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి మాట్లాడుతూ తుఫాన్ సమయంలో సహాయక బృందాలు, ఎమర్జెన్సీ సర్వీసులు 24 గంటలు సిద్ధంగా ఉండాలని, విభాగాధికారులు సంబంధిత గ్రామాల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌లో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, మానిటరింగ్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖకు రూ.20 లక్షలు నష్టం

- యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ లైన్ల మరమ్మతులు

- ఎస్ఈ ప్రసాద్

ప్రజాశక్తి-అనకాపల్లి : జిల్లాలో తూఫాన్ కారణంగా విద్యుత్ శాఖకు రూ.20 లక్షలు నష్టం వాటిల్లినట్లు విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ ప్రసాద్ తెలిపారు. జిల్లాలోని చూచుకొండ, రాంబిల్లి, కొత్తూరు, పురుషోత్తపురం, బుచ్చయ్యపేట, అగనంపూడి, చిన అప్పన్నపాలెం, బోనంగి, నాయుడు పాలెం వంటి పలుచోట్ల తీవ్రమైన గాలులు అధిక వర్షపాతం వలన, పలు గ్రామాలలో విద్యుత్ పోల్స్, ట్రాన్స్ ఫార్మర్స్, లైన్ల మరమ్మతులకు గురయ్యాయని పేర్కొన్నారు. ఫిర్యాదులు అందిన వెంటనే మరమ్మతు పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టినట్లు పేర్కొన్నారు. వర్షాల కారణంగా 'తెగిపడిన విద్యుత్ వైర్లను గానీ, తడిసిన విద్యుత్ స్తంభాలను గాని, విద్యుత్ వైర్లపై తెగిపడిన చెట్ల కొమ్మలను గాని ప్రజలు నేరుగా తాకవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. తెగిపడిన విద్యుత్ వైర్ల సమాచారంను వెంటనే దగ్గరలో గల విద్యుత్ సెక్షన్ ఆఫీసునకు గాని, టోల్ ఫ్రీ నంబరు 1912కు గాని కంట్రోల్ రూమ్, సర్కిల్ ఆఫీస్, అనకాపల్లి నెంబర్ 9490610022కు ఫోన్ చేసి తెలియజేయాలని సూచించారు. వీలైనంత వరకు రబ్బరు చెప్పులను ధరించడం శ్రేయస్కరమన్నారు.

విద్యుత్ స్తంభాన్ని పునరుద్ధరిస్తున్న దృశ్యం

రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో కేశవ ప్రతిభ

ప్రజాశక్తి-కశింకోట

ఈ నెల 25 నుంచి 27వ తేదీ వరకు గోపాలపట్నం ఇండోర్ స్టేడియంలో జరిగిన 69వ ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలలో కశింకోట డిపిఎన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థి బొడ్డేడ కేశవ అండర్ 17 బాలుర విభాగంలో కాంస్య పతకం సాధించినట్లు పాఠశాల హెచ్ఎం ఎన్‌జెవి.ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు కేశవను పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు వి.ప్రభాకర్, పి.కమల, విద్యా కమిటీ సభ్యులు, ఉపాధ్యాయు అభినందించారు.

కాంస్య పతకం సాధించిన కేశవ

నవంబర్ నెల రేషన్ ముందస్తుగా పంపిణీ : జెసి

ప్రజాశక్తి-అనకాపల్లి : తుపాను దృష్ట్యా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో రేషన్ డిపోల ద్వారా మంగళవారం నుంచే నవంబర్ నెల రేషన్ సరుకులు అందిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి తెలిపారు. జిల్లాల్లోని కార్డుదారులందరికీ ఈ సరుకులు పంపిణీ చేస్తామని తెలిపారు. జిల్లా పరిధిలో 5,35,492మంది కార్డుదారులకు ముందుగానే రేషన్ సరుకులు అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆయా రేషన్ డిపోలకు బియ్యం, పంచదార తరలించినట్లు తెలిపారు. జిల్లాలో మంగళవారం 30,789 మంది కార్డుదారులకు సుమారు 382 మెట్రిక్ టన్నులు బియ్యం, 27,719 మంది కార్డుదారులకు సుమారు 30 మెట్రిక్ టన్నుల పంచదార పంపిణీ చేస్తామన్నారు. వచ్చే మూడు రోజుల పాటు జిల్లాలో పెట్రోలు, డీజిల్ కొరత రాకుండా పెట్రోల్ బంకుల్లో తగినంత నిల్వలు సిద్ధం చేసినట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు.

చెరువును తలపిస్తున్న ప్రధాన రహదారి

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి- చోడవరం రోడ్డులోని తుమ్మపాల వద్ద కొన్నాళ్లుగా పెద్ద పెద్ద గోతులు ఏర్పడి వాహన చోదకులకు, ప్రయాణికులకు ఇబ్బందులుగా మారాయి. ఏమాత్రం వర్షం పడ్డ ఈ గోతుల్లో నీరు చేరి చెరువులను తలపిస్తుంది. ప్రధానంగా తుమ్మపాల గుండాలు జంక్షన్ నుంచి చోడవరం వరకు ప్రయాణం చేయాలంటే నరక కూపాన్ని తలపించేదిగా ఈ రోడ్డు శిధిలావస్థకు చేరింది. గత వైసిపి పాలకులు గాని, అనంతరం వచ్చిన కూటమి ప్రభుత్వ నేతలు గాని పట్టించుకోకపోవడం వల్లే ఈ దుస్థితి నెలకొందని ప్రయాణికులు, స్థానికులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. మొంథా తుపానుకు భారీ స్థాయిలో రోడ్డుపై నీరు నిలిచిపోయి ఎక్కడ గొయ్యి ఉందో తెలియని పరిస్థితుల్లో వాహన చోదకులు ప్రమాదాలు బారిన పడుతున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు స్పందించి ఈ రోడ్డు మరమ్మతుకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

గుంత వద్ద ప్రమాదపు హెచ్చరిక పెడుతున్న దృశ్యం

అంతా అప్రమత్తం

-తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు, నాయకుల పర్యటన

అనకాపల్లిలో పొలాలను పరిశీలిస్తున్న పీలా

ప్రజాశక్తి-పాయకరావుపేట : మొంథా' తుపాను నేపథ్యంలో మంగళవారం నర్సీపట్నం డిఎస్పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పాయకరావుపేట మండలంలో పలు గ్రామాల్లో పర్యటించారు. ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు పాయకరావుపేట చేరుకున్నాయి. వీరిని డిఎస్పి శ్రీనివాసరావు కలిసి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సిఐ అప్పన్న, సిబ్బంది, టిడిపి నాయకులు చించవు ప్రదీప్ యాళ్ళ వరహాల బాబు తదితరులు పాల్గొన్నారు. మండల తహశీల్దార్ ఎస్ఏ మహేశ్వరరావు మండలంలోని పాల్మెన్‌పేట, వెంకటనగరం గ్రామాలను సందర్శించారు.

అనకాపల్లి : పట్టణంలోని విజయరామరాజుపేట సర్వ శిక్ష అభియాన్ హాస్టల్ బిల్డింగ్ దెబ్బతిన్న విషయం తెలుసుకున్న జోనల్ కమీషనర్ కె.చక్రవర్తి సిబ్బందితో వెళ్లి అక్కడ ఉంటున్న విద్యార్థులను గాంధీనగర్ హైస్కూల్‌కి తరలించారు. కొత్తూరు నర్సింగరావుపేట సచివాలయం పరిధిలో కొండ మీద స్లైడింగ్ ఏర్పడిందన్న విషయం తెలుసుకున్న జోనల్ కమీషనర్ క్విక్ రెస్పాన్స్ టీం, డిఈఈతో సంఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితిని పర్యవేక్షించి అధికారులకు తగిన సూచనలు చేశారు.

మునగపాక : మండలంలోని చూచుకొండ, గణపర్తి గ్రామాలలో శారదా నది ఉధృతిని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు పలువురు టిడిపి నాయకులు పరిశీలించారు. టిడిపి నేతలు కర్రి సాయికృష్ణ, భీమరశెట్టి శ్రీనివాసరావు, కాండ్రేగుల శంకర్, పెంటకోట శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి రూరల్ : మండలంలోని శంకరం గ్రామంలో నీట మునిగిన పంట పొలాలను రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ పరిశీలించారు. గోలగాం గ్రామం, ఎల్లారమ్మ కాలనీలో తుఫాన్ కారణంగా కొండచరియలు విరగడంతో దెబ్బతిన్న ఇంటిని పరిశీలించారు. టీడీపీ నాయకులు మళ్ల సురేంద్ర, పోలారపు త్రినాధ్, కరణం పవన్ కుమార్, జనసేన నాయకులు లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

యలమంచిలి టౌన్ : పట్టణంలోని యర్రవరంలో వర్షం నీరు అధికంగా చేరడంతో కాలువలలోని పూడికలు అత్యవసరంగా తీయించడం జరిగింది. రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరావు పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కౌన్సిలర్ పిట్టా సత్తిబాబు, గొర్లి నానాజీ, కొటారు సాంబ పాల్గొన్నారు.

చోడవరం : పట్టణంలో టిడిపి నాయకులు సహాయ సహకారాలు చేపట్టారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీదేవి, ఎంపీడీవో ఆంజనేయులు, పంచాయతీ ఈవో శ్రీనివాసరావు నాయకులు పాల్గొన్నారు.

దేవరాపల్లి : మండలంలో సోమ, మంగళవారాల్లో 56 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు వ్యవసాయ శాఖ అధికారి ఎల్వై కాంతమ్మ తెలిపారు. మండలంలో 9,900 ఎకరాలు పంట నష్టం జరిగిందని తెలిపారు. మండలంలోని వరి పంట పొలాలను క్షేత్రస్థాయిలో ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో విస్తరణ అధికారి కిరణ్ కుమార్ ఆర్ఎస్‌కె సిబ్బంది పాల్గొన్నారు.

కె.కోటపాడు : ఎంపీడీవో కార్యాలయంలో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్ని శాఖల అధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. సమావేశంలో మండల ప్రత్యేక అధికారి పూర్ణమదేవి, తహసీల్దార్ భుజంగరావు, ఎంపీడీవో సాంబశివరావు, ఎస్సై ధనుంజయ్, విద్యుత్ ఏఇ చంద్రశేఖర్ వ్యవసాయ అధికారి సోమశేఖర్ పాల్గొన్నారు.

పాయకరావుపేట : పాయకరావుపేట నియోజకవర్గ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులతో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. సముద్రతీర ప్రాంతాల్లో నివసిస్తున్న మత్స్యకార కుటుంబాలను ముందస్తుగా పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆమె అధికారులను ఆదేశించారు.

కశింకోట : మొంథా తుపాన్ నేపథ్యంలో ముందు జాగ్రత్తలు పాటించాలని జిల్లా పోలియో అధికారి డాక్టర్ చంద్రశేఖర్‌రావు అన్నారు. స్థానిక పిహెచ్‌సిని మంగళవారం ఆయన పరిశీలించారు. ఆసుపత్రిలో మందులు, వ్యాక్సిన్, ఇతర సౌకర్యాలపై ఆరా తీశారు. జిల్లా లెప్రసీ అధికారి డాక్టర్ స్వప్నా, స్థానిక వైద్య అధికారి ఎస్.తిరుపతి రావు పాల్గొన్నారు.

సబ్బవరం : మండల ప్రజలు తుఫాన్‌పై అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలు ఎవరు బయటకు రాకూడదని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బోకం సూర్యకుమారి, వైస్ ఎంపీపీ శరగడం గూన్నీలక్ష్మి రాణి, జనసేన నేతలు బలిరెడ్డి అప్పారావు, ఇందల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

పశువుల పట్ల జాగ్రత్తలు వహించాలి

మాడుగుల: మొంథా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో పాడి రైతులు పశువుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని మాడుగుల ఏరియా పశు వైద్యశాల అధికారి చిట్టినాయుడు సూచించారు. మంగళవారం పలు గ్రామాల్లో పర్యటించి రైతులతో మాట్లాడుతూ, పశువులను కొట్టాలలో గట్టిగా తాళ్ళతో కట్టరాదని, పాడుబడ్డ పశువులశాలలో పశువులను ఉంచరాదని, నీరు ఎక్కువగా ఉండే గుంటలు చెరువులు, జలాశయాలు వద్దకు పశువులు, గొర్రెలు, మేకలను పంపరాదన్నారు. ఈ కార్యక్రమం లో పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గొలుగొండ: మొంథా తుఫాన్ నేపథ్యంలో తాండవ నదిలోకి చేపల వేటకు వెళ్లవద్దని మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణమూర్తి సూచించారు. డిప్యూటీ ఎంపిడిఒ శ్రీనివాసరావుతో కలిసి మంగళశారం మండలంలోని సాలికమల్లవరం పంచాయతీ శివారు పొగచెట్లపాలెం సందర్శించారు. ప్రజలతో సమావేశమై వర్షాలు విస్తారంగా కురుస్తున్నందున చేపల వేటకు వెళ్ల వద్దని చెప్పారు. కాచి చల్లార్చిన నీరు తాగాలన్నారు. ఆశ వర్కర్లు, అంగన్వాడీ, సచివాలయ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

నర్సీపట్నం టౌన్: తుఫాన్ కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ డిఈఈ డి త్రినాథ్ వెల్లడించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, విద్యుత్ కారణంగా ఏవైనా ఇబ్బందులు ఎదురైతే 1912 ద్వారా తమకు సమాచారం అందించినట్లయితే తక్షణమే సమస్యను పరిష్కరిస్తామన్నారు. గాలులతో కూడిన వర్షం వస్తే చెట్లు విద్యుత్ స్తంభాలపై పడిపోయే అవకాశాలు ఉన్నాయని, తమకు సమాచారం అందివ్వాలని సూచించారు.

నర్సీపట్నం టౌన్: తుఫాన్ కారణంగా బలిఘట్టం పెట్రోల్ బంక్ వద్ద నర్సీపట్నం-తుని ప్రధాన రహదారిలో భారీ చెట్టు పడిపోయింది. నర్సీపట్నం టౌన్ సిఐ జి.గోవిందరావు స్పందించి పోలీస్ సిబ్బందిని పంపించారు. నాతవరం ఎస్సై వై. తారకేశ్వరరావు చెట్టును తొలగించారు.

నర్సీపట్నం టౌన్: మొంథా తుపాన్ నేపథ్యంలో నర్సీపట్నం నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర కోరారు. మంగళవారం నాతవరం మండలం శరభవరం ఏలేరు కాలువను పరిశీలించి అక్కడి ప్రజలతో మాట్లాడారు. ఏలేరు కాలువ ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు, గుడిసెలు, పాత శిధిల భవనాల్లో ఉన్న ప్రజలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించాలని, పునరావాస కేంద్రాలలో మెరుగైన వసతులు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పూడి చక్రవర్తి, జిల్లా సెక్రటరీలు

మాడుగులలో ప్రజలతో మాట్లాడుతున్న అధికారులు

అల్లాడ సురేష్, పంచాడ హరినాథ్, నాతవరం మండల జనసేన పార్టీ అధ్యక్షులు వెలగల వెంకటరమణ, సీనియర్ నాయకులు వర్రె నరసింహ పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్ : తుఫాన్ ప్రభావంతో నర్సీపట్నం డివిజన్‌లో ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు, నష్టం జరగలేదని ఆర్డీఓ వివి రమణ తెలిపారు. రెండు రోజుల ముందుగానే ప్రజలకు తుఫాన్‌పై అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన సూచనలు అందించారని తెలిపారు. తుఫాను తీరం దాటే సమయంలో ఈ అర్ధరాత్రి లేక రేపు భారీ వర్షం పడే అవకాశం ఉందని, ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు.

నక్కపల్లి: తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో అధికార యంత్రాంగం అనుక్షణం అప్రమత్తమయ్యారు. తహసిల్దార్ ఆర్ నరసింహమూర్తి, ఎంపీడీవో డి సీతారామరాజు, సిఐ మురళి, ఎస్ఐ సన్ని బాబు, డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావు, పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, పలువురు నాయకులు గ్రామాల్లో పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు. నక్కపల్లి లో వీవర్స్ కాలనీలో పర్యటించి, పునరావాస కేంద్రానికి వెళ్లాలని సూచించారు.

నర్సీపట్నం టౌన్ : స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశాల మేరకు మున్సిపాలిటీ కౌన్సిలర్ కౌన్సిలర్ రాజేష్ తుఫాన్ ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని తాండవ ప్రాజెక్టును పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన తాండవ ప్రాజెక్ట్ ఛైర్మన్ కరక సత్యనారాయణ, ప్రాజెక్ట్ అధికారులు డిఈ, ఏఈలతో సమావేశమై ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా, ప్రాజెక్టు వద్ద ప్రస్తుత నీటి నిల్వలు, వాతావరణ పరిస్థితులను రాజేష్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నాతవరం మండల పార్టీ ప్రెసిడెంట్ నందిపల్లి వెంకటరమణ, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజన్న సూర్య చంద్ర, ప్రాజెక్ట్ డైరెక్టర్లు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్తకోట: కల్యాణపులోవ జలాశయం నుంచి సుమారు 180 క్యూ సెక్కుల వరద నీటిని వరాహ నదికి విడుదల చేసినట్లు జలాశయం ఏఈ సూర్య చెప్పారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జలాశయం పరివాహక ప్రాంతంలో సుమారు 200 క్యూసెక్కుల వరద నీరు చేరుతోందన్నారు.

నక్కపల్లిలో వడ్డిస్తున్న అధికారులు

పునరావాస కేంద్రాలకు తరలింపు

ప్రజాశక్తి-రోలుగుంట: మొంథా తుపాన్ నేపథ్యంలో మండలంలోని కొండ ప్రాంతాలకు చెందిన గిరిజనులను మంగళవారం మండల ప్రత్యేకాధికారి నాగలక్ష్మి వి.శరభవరం పునరావాస కేంద్రానికి తరలించారు. వి.శరభవరంనకు సుమారు 9కిలో మీటర్ల దూరంలో కొండపై వి.శరభవరం శివారు గ్రామాలైన లోసింగి, పిత్రిగెడ్డ, నీలబంద, పెదగరువు గ్రామాలకు చెందిన వారిని శరభవరం పునరావాస కేంద్రాలకు సుమారు 100 మందిని తరలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగమ్మ, ఎంపిడిఒ నాగేశ్వరరావు, ఎస్సై రామకృష్ణ, ఆర్ఐ రామ్మూర్తి, అప్పారావు, వీఆర్ఏ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

గొలుగొండ: మొంథా తుఫాన్ ప్రభావంతో గొలుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని డొంకాడ గ్రామంకు రోడ్డు కనెక్టివిటీ పూర్తిగా తెగిపోయింది. ఈ గ్రామంలో సుమారు 35 కుటుంబాలు 120 మంది ఉండగా గుడిసెలలో నివసిస్తున్నారు. తుఫాన్ వర్షాలతో గుడిసెలు దెబ్బతినే అవకాశం ఉండటంతో గొలుగొండ ఎస్సై పి.రామారావు, గ్రామ రెవెన్యూ అధికారి, సిబ్బందితో కలిసి మంగళవారం గ్రామాన్ని సందర్శించి పునరావాస కేంద్రానికి తరలించారు.

నక్కపల్లి : తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో అధికార యంత్రాంగం అనుక్షణం అప్రమత్తమయ్యారు. తహసిల్దార్ ఆర్ నరసింహమూర్తి, ఎంపీడీవో డి సీతారామరాజు, డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావు మంగళవారం తీర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను సందర్శించి, ఏర్పాట్లను పర్యవేక్షించారు. మండలంలో 9 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. డిఎల్ పురం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెద తీనార్ల లో ఎంపీపీ స్కూల్, బంగారమ్మ పేట, అమలాపురం, పాటిమీద, మూలపర్ర, చందనాడ, రాజయ్యపేట, బోయపాటి గ్రామాల్లో తుఫాన్ రక్షిత భవనాల్లో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి, బాధితులకు భోజన సౌకర్యం కల్పించారు. పెద తీనార్లలో ఎంపీటీసీ సభ్యులు మెరుగు నాగేశ్వరరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

నాతవరం: మండలంలో పునరావాస కేంద్రాలను ప్రత్యేక అధికారి మంగవేణి, తహశీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్సై తారకేశ్వరరావు పరిశీలించారు. తుఫాన్ ప్రభావం తగ్గేవరకు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ ఈ వి.బాలసూర్యం తాండవ రిజర్వాయర్‌ను పరిశీలించారు. 2400 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఇన్ ఫ్లో 700 క్యూసెక్కులు గా ఉందని డి.ఈ అనురాధ తెలిపారు.

చోడవరం : తుఫాన్ కారణంగా చోడవరం మండలంలో అధికారులు నాలుగు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. పట్టణ ప్రాంత రెల్లివీధి, బానయకోనేరులో సుమారు వంద కుటుంబాల వారికి నూకాంబికా కళ్యాణ మంటపం, ప్రభుత్వం ఉన్నత పాఠశాలో ఆశ్రయం కల్పించారు.

యలమంచిలి టౌన్ : తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉండడంతో రెవెన్యూ, సచివాలయం సిబ్బంది సహకారంతో ముంపు ప్రాంతం, ప్రమాదకరంగా ఉన్న గృహాల నుండి కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించారు. కాకివానివీధిలోని సిపిపేట పాఠశాల, ఎన్టీఆర్ కాలనీ పాఠశాల, యలమంచిలి జూనియర్ కళాశాలలో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ కాలనీ స్కూల్లో ఉన్న 32 మంది తుఫాను బాధితులను మున్సిపల్ ఛైర్ పర్సన్ పిల్లా రమాకుమారి పరామర్శించారు.

దేవరాపల్లి : చింతలపూడి సచివాలయంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి మొత్తం 44 మందిని సురక్షితంగా తరలించారు. వీరిలో కొక్కిలబంద గ్రామం

సబ్బవరంలో వడిస్తున్న అధికారులు

నుంచి 25 మంది, చింతలపూడి పరిసర పాకల ప్రాంతాల నుంచి 19 మంది ఉన్నారు. మండల ప్రత్యేక అధికారి ఎస్.మంజులవాణి, తహశీల్దార్ పి. లక్ష్మీదేవి, ఎస్సై వి.సత్యనారాయణ పునరావాస కేంద్రంలో ఏర్పాట్లను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. గిడిజన గ్రామాలైన కొక్కిలబంద, వీరభద్రపేట, బోడిగరువు, నేర్లపూడి, కోరాడ, వంతువానిపాలెం ప్రాంతాల్లోని పూరి గుడిసెల్లో నివాసం ఉన్న కుటుంబాలను చింతలపూడి పునరావాస కేంద్రానికి తరలించారు. బుచ్చంపాలెం, బొర్రచింత గ్రామాలకు చెందిన ఆరుగురు నిర్వాసితులను పాతవాలాబు పాఠశాలకు తరలించారు. సహాయక చర్యల్లో టిడిపి నాయకులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ వంట సామాగ్రి అందించారు.

సబ్బవరం : మండలంలోని మొగలిపురం, రాయపుర అగ్రహారం, గొర్లివానిపాలెం గ్రామాల్లో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి బాధితులకు రాత్రి భోజనాలు ఏర్పాటు చేసినట్లు తహశీల్దారు చిన్నకృష్ణ తెలిపారు.

ప్రచారం చేపడుతున్న గణేష్

మెడికల్ కళాశాలలను ప్రభుత్వమే నిర్మించాలి

మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

ప్రజాశక్తి-గొలుగొండ: ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రభుత్వమే నిర్మించాలని నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. మండలంలోని చీడిగుమ్మల గ్రామంలో మంగళ వారం ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటి కరణకు వ్యతిరేకంగా వైసీపీ కోటి సంతకాలు సేకరణ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్న మెడికల్ కళాశాలలు ప్రైవేటుపరం చేయడంతో పేదవాడికి వైద్య సేవలు దూరమవుతాయన్నారు. కూటమి ప్రభుత్వానికి పేద ప్రజల ఆరోగ్యం పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి 17 కళాశాలల నిర్మాణానికి చర్యలు తీసుకుంటే, ఈ ప్రభుత్వం వాటిని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఇప్పటికైనా ప్రైవేటీకరణ నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, వైసీపీ మండల అధ్యక్షులు కొరుప్రోలు ఫాణి శాంతారామ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ పాల్గొన్నారు.

జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

ఘనంగా రాజేష్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల రాజేష్ జన్మదిన వేడుకలు మంగళవారం నర్సీపట్నంలో అత్యంత వైభవంగా జరిగాయి. అభిమానులు, పార్టీ కార్యకర్తలు మరియు నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. నర్సీపట్నం మున్సిపాలిటీ కౌన్సిలర్లు ఆదిలక్ష్మి జిఎన్ఆర్ గొలుసు నరసింహమూర్తి, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద ఎత్తున ఈ వేడుకలకు హాజరయ్యారు. రాజేష్‌కి పుష్పగుచ్ఛాలు అందజేసి, కేక్‌లు కట్ చేయించి, మిఠాయిలు పంచిపెట్టారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఎగిసిపడుతున్న అలలు

తీరంలో అలజడి

ప్రజాశక్తి-నక్కపల్లి: తుఫాన్ కారణంగా తీరంలో అలజడి నెలకొంది. తుఫాను ప్రభావం కారంగా సోమవారం, మంగళవారం వర్షం కురవడంతో సముద్రంలో అలలు ఎగిసిపడుతున్నాయి. మండలంలోని రాజయ్యపేట ,దొండవాక, బంగారమ్మ పేట,బోయపాడు సముద్ర తీరంలో అలల ఉధృతి పెరిగింది. అలలు ఎగిసి పడుతున్నాయి. సముద్రం కోతకు గురవుతుంది. దీంతో మత్స్యకారులు అప్రమత్తమై తీరంలో ఉన్న వలలు, బోట్లును సురక్షిత ప్రాంతంలో భద్రపరిచారు. తహసిల్దార్ నరసింహమూర్తి, ఎంపీడీవో సీతారామరాజు తీర ప్రాంతాల్లో పర్యటించి మత్స్యకారులను వేటకు వెళ్లకుండా హెచ్చరికలు జారీ చేశారు.

వర్షంలోనూ మత్స్యకారుల ఆందోళన

ప్రజాశక్తి -నక్కపల్లి: మొంథా తుఫాన్ కారణంగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్నా.. లెక్క చేయకుండా మత్స్యకారులు బల్క్ డ్రగ్ ను వ్యతిరేకిస్తూ తలపెట్టిన ఆందోళనను కొనసాగించారు. మండలంలో మత్స్యకార గ్రామమైన రాజయ్యపేటలో బల్క్ డ్రగ్‌ను వ్యతిరేకిస్తూ మత్స్యకారుల చేపట్టిన శాంతియుత రిలే దీక్షలు మంగళవారం నాటికి 45వ రోజుకు చేరుకుంది. బల్క్ డ్రగ్ ఏర్పాటు చేస్తే తమ ఉనికికే ప్రమాదం వాటిల్లుతుందన్న భయంతో మత్స్యకారులు ఎండను, వర్షాన్ని లెక్కచేయకుండా, పోలీసుల ఆంక్షలకు, కేసులకు భయభ్రాంతులకు గురికాకుండా తమ పోరాటాన్ని కొనసాగిస్తున్నారు. ఇప్పటికే హెటిరో కంపెనీ కారణంగా తమ జీవితాలు నాశనమయ్యాయని, బల్క్ డ్రగ్ ఏర్పాటు చేస్తే తమ జీవన విధానానికి, ఉనికికి ప్రమాదం వాటిల్లుతుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ బల్క్ డ్రగ్ ను ఏర్పాటు చేయకుండా అడ్డుకుంటామని స్పష్టం చేశారు. 45 రోజుల నుండి శాంతియుతంగా ఆందోళన చేస్తున్నప్పటికీ నేటి వరకు ప్రభుత్వం స్పందించక పోవడం చాలా బాధాకరమన్నారు. తమ జీవన విధానాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం స్పందించి బల్క్ డ్రగ్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బల్క్ డ్రగ్ రద్దు చేసే వరకు ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ తమ పోరాటాన్ని కొనసాగిస్తామని ముక్తకంఠంతో తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు మైలపల్లి మహేష్, గోసల సోమేశ్వరరావు, బి.బాబ్జి, పిక్కి తాతీలు, కోడ కాశీరావు, తదితరులు పాల్గొన్నారు.

నిరసన చేపడుతున్న మత్స్యకారులు

ఎమ్మెల్యే బండారు సమీక్ష

ప్రజాశక్తి-మాడుగుల: ముంపు గ్రామాల ప్రజలతోపాటు చెరువులు పక్కన ఉన్న పూరిల్లు, శిథిలావస్థలో ఉన్న ప్రజలను కూడ తుఫాన్ తీవ్రతను బట్టి పునరావాస కేంద్రాలకు తరలించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని మాడుగుల శాసనసభ్యుడు బండారు సత్యనారాయణ మూర్తి పేర్కొ న్నారు. మంగళవారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తుఫాన్ కారణంగా గెడ్డలు, వాగులు, చెరువుల్లో కి వర్షపు నీరు అధికంగా చేరే పరిస్థితి ఉందన్నారు. గెడ్డ వాగులు అవతల వైపున గ్రామాలకు ప్రజలు రాకపోకలు సాగించే సమయంలో నీటి ప్రవాహాన్ని అంచనా వేయకుండా దాటే ప్రయత్నం చేసి ప్రమాదాల బారిన పడకుండా గెడ్డ వాగులు, కాజ్ వేల వద్ద వీఆర్వో, తలయారి, సచివాలయ సిబ్బందిని ఏర్పాటు చేసేలా అధికారులను అదేశించడం జరిగిందన్నారు. అధికారులు నాయకులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, మండల పార్టీ అధ్యక్షుడు నందారపు సన్యాసిరావు, మాడుగుల పట్టణ అధ్యక్షుడు పుప్పాల లక్ష్మినారాయణ, కార్యదర్శి బాబు, లెక్కల కాశిబాబు మండల అధికార్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

నీటి బిందెలు మోస్తూ గొడుగులతో నిరసన

ప్రజాశక్తి - రావికమతం: మొంథా తుఫాను కారణంగా వర్షం నీళ్ళు తాగాల్సిన పరిస్థితి నెల కొందని కళ్యాణపులోవ కొందు ఆదివాసి గిరిజనులు మంగళవారం ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసి గిరిజన మహిళలు గొడుగులు పట్టుకొని బిందెలు పట్టి వినూత్నంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు గోవిందరావు మాట్లాడుతూ, కళ్యాణ్ లోవ వ్యవసాయ పంట కాలువలో నీళ్లు తెచ్చుకొని తాగడంతో అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. మంచినీటి సౌకర్యం కల్పించాలని కలెక్టర్ లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.ఆరు నెలల క్రితం ఇంటింటికి పైపులైన్ ఇచ్చి నేటి వరకు నీటిని ఇవ్వకపోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. అధికారులు తక్షణమే స్పందించి తాగునీటి సౌకర్యం కల్పించాలని గోవిందరావు, గిరిజన సంఘం నాయకులు గెమ్మిల రాజు, వాసు, ప్రసాదు, చంద్రయ్య, సునీత, గేమిలి బంగారమ్మ, గ్రామస్తులు, తదితరులు డిమాండ్ చేశారు.

వినూత్నంగా నిరసన చేపడుతున్న గిరిజన మహిళలు

పంట నీట మునిగిన రైతులను ఆదుకోవాలి

ముంపు ప్రాంతాల్లో పర్యటించిన సిపిఎం బృందం

ప్రజాశక్తి-అనకాపల్లి : జిల్లాలోని అనకాపల్లి మండలం తుమ్మపాల గ్రామంలో మొంథా తుఫాను కారణంగా 500 ఎకరాలు పంట మునిగిపోయి రైతులకు తీవ్ర నష్టం జరిగిందని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు, మండల కన్వీనర్ గంటా శ్రీరామ్ తెలిపారు. ఈ మేరకు సిపిఎం బృందం రైతులతో కలిసి మునిగిపోయిన పంట పొలాలను పరిశీలించింది. ఈ సందర్భంగా కోటేశ్వరరావు, శ్రీరామ్ మాట్లాడుతూ జిల్లాలో మొంథా తుఫాన్ వల్ల వేలాది ఎకరాలు చేతికొచ్చిన వరి పంట మునిగిపోతుందని, వారందరికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. తుమ్మపాల రెవెన్యూ సర్వే నెంబర్ 39, 316, 317లో సుమారు 200 పైగా రైతులకు చెందిన 300 ఎకరాల్లో వరి పంటలు వేశారని, ఈ భూములకు శారదా నది ద్వారా వచ్చే పంట కాలువను ఆక్రమించి లేఅవుట్ వేయడం ద్వారా పంట పొలాల్లో నీరు బయటకు వెళ్ళకుండా ఉండటం వల్ల పంటలు మునిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత రైతులందరికీ నష్టపరిహారం చెల్లించాలని, లేదంటే తుమ్మపాల్లో రోడ్డు దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వివి.శ్రీనివాసరావు, అల్లు రాజు, బి.ఉమామహేశ్వరరావు, చలపతి, రైతులు సిరిసపల్లి అప్పలరాజు, ముత్తా నూకు నాయుడు, బుదిరెడ్డి సూరిబాబు, ముత్తా శ్రీనివాసరావు, బి రమణ, దాలిపోయిన వరలక్ష్మి పాల్గొన్నారు.

ఆర్టీసీ కాంప్లెక్స్‌లో నీటిలో నిరసన తెలుపుతున్న సిపిఎం నేతలు

ఆర్టీసీ కాంప్లెక్స్ ముంపు ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం : సిపిఎం

అనకాపల్లి : మొంథా తుఫాన్ కారణంగా కురిసిన వర్షాల వలన అనకాపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ మొత్తం నీట మునిగిపోయింది. ప్రభుత్వ నిర్లక్ష్యమే దీనికి కారణమని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు విమర్శించారు. ఈ మేరకు సిపిఎం నాయకులు మంగళవారం ముంపునకు గురైన ఆర్టీసి కాంప్లెక్స్‌ను సందర్శించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ప్రధాన ఆర్టీసి కాంప్లెక్స్ నీటి మునిగిపోవడం వల్ల వందలాది ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఇది ప్రభుత్వ, జిల్లా అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతి ఏటా వర్షా కాలంలో ఇదే సమస్య పునరావృతమవుతున్నా డ్రెయినేజీ వ్యవస్థను బలోపేతం చేయడం, వర్షపు నీరు వెళ్లే మార్గాలను శాశ్వతంగా సరిచేయడం వంటి చర్యలు చేపట్టకపోవడం దారుణమన్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ చుట్టూ సమర్థవంతమైన డ్రెయినేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు గంటా శ్రీరామ్, ఆర్.శంకరరావు, వివి.శ్రీనివాసరావు, అల్లు రాజు, బి.ఉమామహేశ్వరరావు, పి.చలపతి పాల్గొన్నారు.